Published from Kadapa RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

కావలెను

లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు కడప జిల్లాలో జిల్లా బ్యూరో ఇంచార్జ్ ,మైదుకూరు, బద్వేలు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.
చీఫ్ ఎడిటర్
95021 16677

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:234 | శుక్రవారం | ఆగష్టు 01, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.234 | Friday | 01 August 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# ఓరి నీ కామం తగలెయ్యా..!



**బాధ్యత హోదా మరిచిన తహసీల్దార్...**
**మహిళా విఆర్వో ఇంటికే వెళ్లిన వైనం...**
**తల్లికి విషయం తెలిపిన బాధిత విఆర్వో...**
**కోడి కూర బదులు బడిత పూజ చేసిన కుటుంబ సభ్యులు..**
**వెళ్ళింది ఒక కోరిక కోసం... తీరింది అనుకోని కోరిక..**

**వీరేనా ప్రజాసమస్యలు పరిష్కరించేది...**
**ప్రభుత్వ ఉద్యోగాలు ఇందుకేనా ఇచ్చేది...**
**సిగ్గుపడాల్సింది తహసిల్దార్ నా..లేక సమాజమా...**
**కట్టడి చేయక పోతే ఆగ్రహం కట్టలు తెంచుకోదా...**
**రెవెన్యూ వ్యవస్థకే మాయని మచ్చ గా...**
**ఉన్నతాధికారుల స్పందనేమిటీ...**

(రామమోహన్ రెడ్డి)

కామాతురాణాం నభయం నలజ్జ" అనేది సంస్కృత శ్లోకం, దీని అర్థం "కామంతో ఆవరించబడినవారికి భయం ఉండదు, సిగ్గు ఉండదు". అంటే, తీవ్రమైన కోరిక లేదా కోరిక ఒక వ్యక్తిని సంయమనం కోల్పోయేలా చేస్తుంది, పరిణామాలను లేదా సామాజిక నిబంధనలను పట్టించుకోకుండా చేస్తుంది. సరిగ్గా ఏదయితే వేదాలలో చెప్పబడినదో అది అక్షర సత్యంగా నేడు తిరుపతి జిల్లా నాయుడిపేట తహసీల్దార్ నిర్వాహకం తీరు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న తీరు చూస్తే అర్థమవుతుంది. తహసిల్దార్ అంటే ఒక మండలానికి సర్వోన్నతాధికారి అలాంటి హోదా కలిగిన వ్యక్తి దగ్గరికి నిత్యం వందలాది మంది ప్రజలు వస్తూ అందులో మహిళలు కూడా ఉంటారు.అలా వచ్చే వారిలో అనేక రకాల కష్ట నష్టాలు సుఖ దుఃఖాలు చెప్పుకుని తమకు స్వాంతన కలుగుతుందనే ఆశతో వస్తారు.అలాంటి పవిత్రమైన స్థానంలో ఉన్న వ్యక్తి తన స్థాయి హోదా మరిచి సభ్య సమాజం తల దించుకునేలా తనకింది స్థాయి ఉద్యోగి మహిళా విఆర్వో పట్ల ఇలాంటి కోరిక కలిగి నేరుగా ఆ ఇంటికే వెళ్లి అలా చేయడం ఎంత వరకు సబబన్నది ఉన్నతాధికారులు నిగ్గుతేల్చ వలసీన అవసరం ఎంతయిన ఉంది. అయితే వాస్తవ అవాస్తవాలు బైటికి రావాల్సిన అవసరం కూడా ఉంది.ఇక్కడ ఒక విషయం అందరూ గమనించాల్సి ఉంది. ఈ ఆధునిక సమాజంలో అనేక రకాల పరిస్థితి చూస్తూ ఉన్నాము. కామంతో ఉన్న మగాడు తమ వికృత చేష్టల కోసం ఎంత వరకయిన దిగజారడం చూసే ఉంటాము.దానికోసం దేనికయిన తెగిస్తాడనేది కూడా ఇటీవల కాలంలో తరుచుగా చూస్తూ ఉన్నాము. కానీ నాయుడు పేట తహశీల్దార్ విషయం లో అది యాదృచ్చికమని కచ్చితంగా చెప్పడానికి వీలుకాక పోవచ్చన్న ధర్మ సందేహం లేకపోలేదు.అతని ప్రవర్తన ముమ్మాటికీ తప్పే కానీ ఇదంతా ఒక రోజు ఒక పూట జరిగిన ఉదంతం కూడా కాకపోవచ్చన్న అనుమానం కలుగుతోంది. తప్పకుండా ఇలాంటి తప్పులు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి అదే సమయంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సభ్య సమాజం తలదించుకోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

### ఇది హనీ ట్రాప్ నా...లేక మని ట్రాప్ నా...?

మహిళా విఆర్వో వెనుక ఉన్న ఆ ఇద్దరు విలేకరులెవరు...
కోటి రూపాయల కోసం విఆర్వో కొంప మీదికి తెచ్చారా..
మహిళా విఆర్వో ను బలి చేశారా.. బజారుపాలు చేసారా..
తహశీల్దార్ ది ముమ్మాటికీ తప్పే ...
నిజంగా అతని బలహీనత ఉందా..బలమైన కారణం ఉందా...
ఆ కోటి రూపాయల కోసం ఇన్ని కక్కుర్తి పనులు చేసారా..
కోరి ఇచ్చుకునేంత తహసీల్దార్ తప్పిదం చేశాడా...
అతడి కామం కోటికి సరిపెట్టిందెవరు...
ఎవరా ఇద్దరు జర్నలిస్టులు..
వీరి వెధవ బ్రతుకుల కోసం వారి బ్రతుకులు రోడ్డు కీడుస్తున్నారా...
ఆడవారి పట్ల ఉన్న గౌరవం ఇదేనా...
ఇలాంటి వారితో సమాజం బాగు పడుతుందా...
పోలీసులు నిగ్గు తెలుస్తారా..నీళ్ళ పాలు చేస్తారా..
సర్వం తెలుసుకున్న సర్వోన్నతాధికారి సరైన చర్యలు తీసుకుంటారా..
ఈ సంఘటన జరిగిందెప్పుడు.. వెలుగులోకి వచ్చిందెప్పుడు..
నిజాలు నిగ్గు తేల్చాలి...నిందితులకు శిక్ష విధించాల్సిందే...
నాయుడుపేట తహశీల్దార్ కథ లో నిజమెంత...

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..


# ప్రకృతి ఒడిలో అమరావతి

**అమరావతి ఇన్ నేచర్ కాన్సెప్టుతో రాజధాని నిర్మాణం**
**రహదారులు, కూడళ్లు, గ్రీన్ బెల్ట్, బఫర్ జోన్లలో ఆహ్లాదకరమైన వాతావరణం**
**దేశీయ వృక్షజాతులు, ఔషధ మొక్కలకు ప్రాధాన్యం ఇస్తూ హరిత ప్రణాళిక**
**సింగపూర్ బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలో అమరావతిలో గృహనిర్మాణం**
**అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాజధాని అమరావతి నగరాన్ని అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతి ఇన్ నేచర్ అనే కాన్సెప్టుతో హరిత ప్రణాళికల్ని అమలు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మితం అవుతున్న ప్రధాన ట్రంక్ రోడ్లు, అనుబంధ రహదారులు, ఎల్పీఎస్ లేఅవుట్ల వద్ద నిర్మించే రహదారులు, బఫర్ జోన్లు, గ్రీన్ జోన్లు, ముఖ్యమైన కూడళ్లను అత్యంత ఆహ్లాద కరంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు వీలుగా పచ్చదనాన్ని పెంపొందించాలని సీఎం స్పష్టం చేశారు. రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఔషధ మొక్కలు నాటటంతో పాటు రాజధాని ప్రాంతం అంతా జీవ వైవిధ్య ప్రాంతంగా మారాలని పేర్కొన్నారు. గ్రీన్ బెల్ట్ , బఫర్ జోన్లలో దేశీయ వృక్ష జాతులు ఉండేలా చూడాలని సూచించారు. అలాగే రివర్ ఫ్రంట్ ను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు. బ్లూ, గ్రీన్, పుష్ప వికసిత రాజధానిగ్రీన్, బ్లూ నగరంగా అమరావతిని తీర్చిదిద్దటంతో పాటు ఏడాది పొడవునా వివిధ కాలాల్లో వేర్వేరు జాతుల పుష్పాలు

మిగతా 2లో



## ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' అమలు

2

46,85,838 మంది రైతులకు పథకంతో లబ్ధి
మొదటివిడతలో ఒక్కో రైతుకు రూ.5,000
రూ.2,342.92 కోట్ల నిధుల కేటాయింపు
కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో కలిపి మొత్తం రూ.7 వేలు జమ
ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు



## లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

- క్షేత్రస్థాయిలో అందుబాటులో అధికారుల బృందాలు
- వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం
- ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2

## సింగపూర్ పర్యటన గ్రాండ్ సక్సెస్ అయింది: మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



సింగపూర్ పర్యటన అనంతరం రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం నాడు రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ తమ సింగపూర్ పర్యటన అత్యంత విజయవంతమైందని ప్రకటించారు. మొత్తం రూ.45 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ ప్రత్యేక పర్యటన జరిగిందని లోకేశ్ వివరించారు. ఈ పర్యటనలో తమ విధానం గురించి మాట్లాడుతూ, "మేము ఎంవోయూలు కుదుర్చుకోవడం లేదు. ఒప్పందాల్ని నేరుగా అమలు చేసే దశకు తీసుకొస్తున్నాం" అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం ఆర్సెలర్ మిట్టల్ కంపెనీని జూమ్‌కాల్ ద్వారా స్వయంగా ఆహ్వానించామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్లను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

మిగతా 2లో

## ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీ పరిస్థితులు

### వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,నెల్లూరు:




రాష్ట్రంలో ఇప్పుడు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని యథేచ్ఛగా అమలు చేస్తున్నారని, దాని వల్ల ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఇప్పుడు విషబీజాలు నాటుతున్నారన్న ఆయన, అవే రేపు వృక్షాలవుతాయని, అప్పుడు సరిగ్గా ఇదే కొనసాగుతుందని వెల్లడించారు. ఇది ఒక తప్పుడు సంప్రదాయం అని, దీన్ని చంద్రబాబునాయుడు ఇప్పటికైనా గుర్తించాలని అన్నారు.

నెల్లూరులో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, అక్కడ జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పరామర్శించారు. ఆ తర్వాత నగరంలోనే ఉన్న మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లి, ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. వారి ఇంటిపై జరిగిన దారుణ దాడి వివరాలు తెలుసుకున్న ఆయన, ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

## జగన్ పర్యటనలో తొక్కిసలాట.. కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలు

ప్రజాభూమిప్రతినిధి,నెల్లూరు:



వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనకు రావడం తెలిసిందే. ఆయన వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని పరామర్శించేందుకు వెళ్లే క్రమంలో భారీ తోపులాట జరిగింది. ఈ ఘటనలో మాల కొండయ్య అనే కానిస్టేబుల్ గాయపడ్డారు. ఆయనకు చేయి విరిగినట్టు తెలిసిందే. దాంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ఓ సీఐ కూడా కిందపడిపోయారు. జగన్... ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి వెళుతున్న సమయంలో వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా మెయిన్ రోడ్డుపైకి చేరుకున్నారు. పోలీసులు బారికేడ్లు పెట్టినా, ప్రయోజనం లేకపోయింది. వైసీపీ కార్యకర్తలు అలాగే ముందుకు తోసుకురావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనపై ఏపీ హోంమంత్రి అనిత్ ఇప్పటికే ఆరా తీశారు. శాంతిభద్రతలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దు

2



ప్రజాభూమి

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఆయనకు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో సంజయ్‌పై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో ఆయనకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. దాంతో హైకోర్టు తీర్పును ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ ఎన్‌వీఎన్ భట్టి, జస్టిస్ అమానుతుల్లా ధర్మాసనం ఈ రోజు తీర్పును వెల్లడించింది. ఇక, విచారణ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్‌ను పూర్తి చేసినట్టు ఉందని మండిపడింది.

# సంపాదకీయం

## ట్రంప్ దెబ్బకు బంగారానికి వాపు... భారత్ కు దెబ్బ మీద దెబ్బ!



భారత్ నుంచి తమదేశంలోకి వచ్చే ఉత్పత్తులపై ఆగస్టు 1 నుంచి 25% టారిఫ్ తో పాటు అదనపు పెనాల్టీ విధించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించి, ప్రకటించిన సంగతి తెలిసిందే. రష్యాతో భారత్ వాణిజ్యం పేరు చెప్పి ట్రంప్ ఈ పనికి పూనుకున్నారు! మరోవైపు ఇరాన్ తో పెట్రో ఉత్పత్తుల వాణిక్యం పేరు చెప్పి ఆరు భారత కంపెనీల పైనా చర్యలకు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ దెబ్బ బంగారంపై బలంగా పడనుందని అంటున్నారు. అవును... భారత ఉత్పత్తులపై 25% టారిఫ్ లు విధించడం వల్ల మన ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆర్థికవేత్తలు అంటున్నారు. ఈ నిర్ణయం వల్ల ప్రధానంగా... ఉక్కు, అల్యూమినియం, వాహన, వాటి విడిభాగాలు, రొయ్య, జౌళి, రత్నాభరణాలు, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ ఫోన్లు మొదలైన ఎగుమతులపై ప్రభావం కనిపించొచ్చని చెబుతున్నారు.

ఈ సమయంలో ఆభరణాల తయారీ రంగంపై విశ్లేషణలు తెరపైకి వస్తున్నాయి.ఇందులో భాగంగా.. తాజా టారిఫ్ ల ప్రభావం దేశీయ బంగారం, వజ్రాలు, ఆభరణాల తయారీ రంగంపై తీవ్రంగా పడుతుందని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ ఛైర్మన్ రాజేష్ రోక్డే... ఈ టారిఫ్ ల వల్ల భారత్, అమెరికా దేశాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని.. సుమారు $9 బిలియన్ల విలువ చేసే ద్వైపాక్షిక వాణిజ్య కార్యకలాపాలపై పూర్తి ప్రభావం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో... భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య ఫియో డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ స్పందిస్తూ... రష్యా నుంచి మనదేశం మిలటరీ సామగ్రి, ముడి చమురు కొంటున్నందునే, టారిఫ్ కు అదనంగా పెనాల్టీ విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో కంపెనీల్లో అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. అమెరికాతో విస్తృత స్థాయి వాణిజ్య ఒప్పందం కుదిరాకే అనిశ్చితి తొలగి స్థిరత్వం వస్తుందని అంచనా వేశారు. కాగా... ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ - జూన్ లో భారత్ కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఇందులో భాగంగా... ఈ సమయంలో అమెరికాకు భారత ఎగుమతులు 22.18% పెరిగి 25.51 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక దిగుమతులు సైతం 11.68% వృద్ధి చెంది 12.86 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2024లో భారత్ నుంచి వెళ్లిన ప్రధాన ఎగుమతులను పరిశీలిద్దామ్..! ఇందులో భాగంగా... 2024లో భారత్ నుంచి అత్యధికంగా వరుసగా... ఔషధ ఫార్ములేషన్లు, టెలికాం సామాగ్రి, రత్నాలు, పెట్రోలియం ఉత్పత్తులు, వాహనాలు, వాహన విడిభాగాలు, బంగారు ఆభారణాలు, రెడిమెడ్ దుస్తులు, ఉక్కు ఉన్నాయి.

## లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

ప్రజాభూమిప్రతినిధి,ఎన్‌టీఆర్ జిల్లా/ఇబ్రహీంపట్నం ఎగువున వర్షాలు కురిసిన నేపథ్యంలో పులిచింతల నుంచి క్రమంగా వరద నీరు పెరుగుతూ వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు.

చిన లంక, పెద్ద లంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉద్ధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు.

గురువారం సాయంత్రం నాటికి వరద ఉద్ధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు.

వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు.కలెక్టర్ లక్ష్మీశ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

## ప్రకృతి ఒడిలో అమరావతి

మొదటిపేజీ తరువాయి

వికసించి ఆహ్లాద పరిచేలా మొక్కలు నాటాలని సీఎం పేర్కొన్నారు. ప్రజలు, పర్యాటకులు వాటి గురించి మాట్లాడుకునేలా ఈ పుష్పాలు సీజన్ల వారీగా వచ్చేలా ప్రణాళిక చేపట్టాలని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ ఫల, పుష్ప జాతులకు చెందిన మొక్కలు, చెట్లు ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఏడీసీ అధికారులకు సూచించారు. అమరావతిని సుందరంగా తీర్చిదిద్దేందుకు బెంగుళూరు నగరంతో పాటు సింగపూర్ సహా వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే ఔషధ మొక్కలు, అరుదైన, అంతరించి పోతున్న జాతుల మొక్కలు, వృక్షాలను కూడా సంరక్షిస్తున్న ప్రాంతంగా అమరావతి ఉండాలని సూచించారు. ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యోగాగురు బాబారామ్ దేవ్ నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏపీలో నర్సరీలు కలిగిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన కడియంను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకూ వివిధ ప్రాంతాల్లో ఉన్న దేశీయ వృక్ష జాతులను కూడా అమరావతిలో పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీన్ ప్రాంతం అంతా కాలుష్యాన్ని నియంత్రించటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. అమరావతి బ్యూటిఫికేషన్ ప్రణాళికలో స్థానికంగా ఉన్న యూనివర్సిటీలు, విద్యార్థుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. చారిత్రక నగరంగా అమరావతి సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడటంతో పాటు ఆధునికంగా పార్కులను తీర్చిదిద్దాలని అన్నారు.సేదదీరేలా కృష్ణా రివర్ ఫ్రంట్రాజధాని అమరావతి నగరంలోనూ అత్యంత నాణ్యమైన, అందరికీ అందుబాటులో గృహ నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్‌లోని బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలోనే రాజధాని నగరంలో గృహ నిర్మాణ ప్రాజెక్టుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చెట్లు, పార్కులు నిర్మించాలని స్పష్టం చేశారు. 250 ఎకరాల ప్రాంతంలో 10 వేల మంది నివసించేలా బిడదారి ఎస్టేట్ ను నిర్మించారన్నారు. అలాగే ప్రకృతిలో సేదదీరేలా వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దాలన్నారు. రాజధానిలో నిర్మించే వివిధ పార్కుల్లో వివిధ దేశాల పేర్లను పెట్టటంతో పాటు ఆయా దేశాల్లో పెరిగే పుష్ప జాతుల మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులకు ప్రకృతి పేర్లు కలిసొచ్చేలా పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు సహా కాలువల వ్యవస్థను కూడా అత్యంత సుందరంగా కనిపించేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. కృష్ణాతీరం ఇరువైపులా అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మార్చాలన్నారు. రహదారి మార్గాలకు ఇరువైపులా సైక్లింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. శాఖమూరు రిజర్వాయర్ ను 50 ఎకరాల ప్రాంతంలో సిద్ధం చేస్తున్నట్టు ఏడీసీ అధికారులు సీఎంకు వివరించారు. ఆ సరస్సు చుట్టూ గ్రీనింగ్ తో పాటు సేదతీరేందుకు వీలుగా చెట్లను నాటాలని సీఎం సూచించారు. రహదారుల వెంట వెళ్తున్న వారు కూడా ప్రకృతిని ఆస్వాదించేలా బ్యూటిఫికేషన్ జరగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరోవైపు కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న ఆరు దీవుల్ని కూడా సుందరంగా తీర్చిదిద్ది రివర్ ఫ్రంట్ లను ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. అయితే పర్యావరణానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉండవల్లి కొండ ఉన్న ప్రాంతం నగరంలో మధ్యన ఉంటుందని ఎక్కడి నుంచి చూసినా పూలతో అందమైన వనంలా కనిపించేలా మొక్కలు నాటాలని అన్నారు.

## సింగపూర్ పర్యటన గ్రాండ్ సక్సెస్ అయింది

మొదటిపేజీ తరువాయి

"2019 నుంచి 2024 మధ్య జగన్ పాలనలో ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి ఉంది. అమరావతిని కలిసి అభివృద్ధి చేద్దామని సింగపూర్ ప్రభుత్వమే ముందుకు వచ్చింది. కానీ, అప్పటి ప్రభుత్వం సింగపూర్‌తో ఉన్న ఒప్పందాల్ని నిర్లక్ష్యంగా రద్దు చేసింది. పారదర్శకతకు పేరుగాంచిన దేశమైన సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు మోపారు. అమర్‌రాజా, లులు వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్ళగొట్టారు" అని లోకేశ్ గత ప్రభుత్వ తీరును ఎండగట్టారు."అయినా ఏపీకి అదృష్టంగా చంద్రబాబు గారు ఉన్నారు. కర్ణాటకకు బెంగ ళూరు, తమిళనాడుకు చెన్నై ఎలాగో... ఏపీలో ఐటీ రంగ అభివృద్ధికి విశాఖపట్నంను కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నాం" అని ఆయన పునరుద్ఘాటించారు.టీసీఎస్‌కు భూకేటాయింపులపై విలేకరులు అడిగిన ప్రశ్నకు లోకేశ్ స్పందిస్తూ, "టీసీఎస్‌కు ఎకరానికి కేవలం రూ.99 పైసలకే భూమిని కేటాయించాం. ఏ రాష్ట్రం చేయనంతగా మేము ఈ నిర్ణయం తీసుకున్నాం. వైసీపీ నేతలు దీనిపై కోర్టుకెళ్లారు. ఇదే ధరకు మా సొంత కంపెనీ అయిన హెరిటేజ్‌కైనా ఇవ్వలేదు. ఉద్యోగాలు వస్తాయని భావించి టీసీఎస్‌కు ఇచ్చాం. ఇందులో తప్పేం ఉంది?" అని ప్రశ్నించారు. "వైసీపీ తీసుకొచ్చిన పెట్టుబడులకంటే మేము 14 నెలల్లోనే ఎక్కువ పెట్టుబడులు రప్పించాం. ఇది మా పాలనకి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా వైసీపీ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. "ఏపీలో పెట్టుబడులు రాకుండా చేయాలనే ఉద్దేశంతో మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ అధికారులకు ఈమె యిల్ పంపారు. 'రేపో మాపో ప్రభుత్వం మారిపోతుంది' అని అందులో పేర్కొన్నారు. అతడికి వైసీపీ నేతలతో సంబంధాలున్నాయని సమాచారం ఉంది" అని లోకేశ్ పేర్కొన్నారు."ఇక తమిళనాడులో పెట్టుబడుల కోసం డీఎంకే, ఏఐడీఎంకే కలిసి పనిచేస్తే, ఏపీలో మాత్రం వైసీపీ నేతలు కంపెనీలకు లేఖలు రాస్తున్నారు. ఇలా లేఖలు రాస్తే పెట్టుబడిదారులు ఎలా ముందుకు వస్తారు? చివరికి నష్టపోయేది తెలుగువారే కదా" అని మంత్రి లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' అమలు

### ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా లబ్దిదారులకు సందేశం
### సాగునీటి ఎద్దడి, ఎరువుల కొరత రానివ్వకండి
### జిల్లా కలెక్టర్లకు, అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం
### సందేహాల నివృత్తికి 155251 టోల్ ఫ్రీ నెంబర్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఆగస్ట్ 2న అమలు చేయాలని నిర్ణయించింది. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. దీంతో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు లబ్ది పొందుతారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున మొత్తం రూ.2,342.92 కోట్ల నిధుల్ని వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేయనుంది. రైతులకు సాయం భారం కాదు... బాధ్యత : 'అన్నదాత సుఖీభవ' అమలు సన్నద్ధతపై గురువారం సచివాలయంలో ఆర్థిక, రెవెన్యూ, జలవనరులు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతీ రైతుకూ అన్నదాత సుఖీభవ అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యతగా గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులకు నిధులే కాదు.. నీళ్లూ ఇస్తున్నామని చెప్పారు. ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం : 'ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలి. గ్రామ సచివాలయం నుంచి పంచాయతీలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించాలి. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. నాడు ఆర్థిక విధ్వంసం జరిగింది. ప్రతీ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నాం. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే 'అన్నదాత సుఖీభవ'ను అమలు చేసి చూపించాం. పథకాలు అమలు చేస్తూ ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం. చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి. రాజకీయ నేతలు పాలసీలు మాత్రమే తయారు చేస్తారు... వాటిని అమలు చేసేది అధికారులే. వ్యవస్థలో అందరూ జావాబుదారీతనంతో వ్యవహరించాలి. అన్నదాత సుఖీభవ అందుకునే రైతులకు సెల్ ఫోన్లకు ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించండి.' అని ముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం :'ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. బొప్పాయి ధర తగ్గిందని కథనాలు వస్తున్నాయి... వాటిపైనా సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలి. ఎరువుల విషయంలో కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి... ఎక్కడా కొరత రానీయొద్దు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద కొనసాగుతోంది. గండికోట, బ్రహ్మంసాగర్, సోమశిల, కండలేరు ప్రాజెక్టులను వందశాతం నీటితో నింపాలి. రిజర్వాయర్లలో ఎంత నీరు ఉందనే సమాచారం ఉండాలి. నీటి నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలి. భారత్‌పై అమెరికా 25 శాతం సుంకాలు విధించింది. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొనాలి. ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం అందించిన సాయం, ఇతర వివరాలతో కరపత్రం రూపొందించి క్షేత్రస్థాయిలో ఇవ్వాలి' అని ముఖ్యమంత్రి కలెక్టర్లకు సూచించారు. ఆగస్ట్ 2న ఒక్కో రైతుకు మొత్తం రూ.7,000 జమ : ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 చొప్పున అందిస్తామన్న కూటమి హామీని 'అన్నదాత సుఖీభవ', 'పీఎం కిసాన్' అమలుతో నెరవేర్చినట్టయ్యింది. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14,000 ఇవ్వనుంది. మొదటి, రెండో విడత రూ.5 వేల చొప్పున, అలాగే మూడో విడత రూ.4 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. ఈ రూ.14 వేలను 3 విడతలుగా అందించాలని గతంలోనే నిర్ణయించారు. కేంద్రం మొదటివిడతగా రూ.2,000 చొప్పున రూ.831.51 కోట్లు రైతులకు సాయం చేయనుంది. దీంతో ఆగస్ట్ 2న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేసినట్టు అవుతుంది. మరోవైపు 'అన్నదాత సుఖీభవ'కు సంబంధించి 59,750 గ్రీవెన్సులు నమోదుకాగా... వాటిలో 58,464 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ పథకంపై సందేహాలను నివృత్తి చేసేందుకు 155251 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో ఉంచారు. ఈ సమీక్షలో సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయలక్ష్మి, సీఎం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పియూష్ కుమార్, సీఎం కార్యదర్శి రాజమౌళి, అగ్రికల్చర్ డైరెక్టర్ డిల్లీరావు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు

## పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారు: హోంమంత్రి అనిత

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలకు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే వైసీపీ సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. తగిన సమాచారం అందిస్తే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. మహిళల గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శించడం ఏంటని అనిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సాక్షి ఛానెల్‌లో ఫేక్ వీడియోలు ప్రసారం అవుతున్నాయని, బంగా రుపాళ్యం పర్యటన వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని అనిత ఎద్దేవా చేశారు. పాత పర్యటనల వీడియోలను కూడా ప్రసారం చేస్తున్నారని, లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు సాక్షిలో చిత్రీకరిస్తున్నారని ఆమె అన్నారు. జగన్ పర్యటనలో తమ కానిస్టేబుల్‌కు చేయి విరిగిందని అనిత వెల్లడించారు. జగన్ ఏ పర్యటనకు వెళ్లినా ఏదో ఒక అవాంఛనీయ ఘటన జరుగుతుందని ఆమె విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి హెచ్చరించారు.ప్రజాసేవలో ఉన్న మహిళలపై వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి, చెల్లి గురించి గతంలో నీచాతి నీచంగా మాట్లాడినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదని అనిత ప్రశ్నించారు. తల్లి, చెల్లిపై కోర్టులో విజయం సాధించినందుకు జగన్ సంబరపడుతున్నారని విమర్శించారు. గతంలో వైసీపీ సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు జగన్ తల్లి, చెల్లిపై అసభ్యకర పోస్టులు పెట్టినా, జగన్ మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు. మహిళలపై వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించేందుకు ఇప్పుడు నెల్లూరు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి జగన్ వెళ్లడాన్ని అనిత ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడం తెలిసిందే.

# ఫొటోగ్రఫీ ఎంట్రీలకు గడువు పొడిగింపు- ఆగస్టు 2వ తేదీలోగా ఎంట్రీలు పంపాలి

## – స్టూడియో ఫొటోగ్రాఫర్లకూ అవకాశం కల్పిస్తున్నాం

## – జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేసేందుకు నిర్వహిస్తున్న ఫొటోగ్రఫీ పోటీల ఎంట్రీల గడువును ఫొటోగ్రాఫర్ల విజ్ఞప్తి మేరకు ఆగస్టు 2వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫొటోగ్రఫీ పోటీలకు ఎంట్రీల గడువును జులై 31వ తేదీగా నిర్ధారించడం జరిగిందని.. ఈ నేపథ్యంలో ఫొటోగ్రాఫర్లు మరో రెండు రోజులు గడువుకావాలని విజ్ఞప్తి చేసిన దరిమిలా ఆగస్టు 2వ తేదీ వరకు గడువును పొడిగిస్తున్న కలెక్టర్ తెలిపారు. ఫొటో జర్నలిస్టులతో పాటు జిల్లాకు చెందిన స్టూడియో ఫొటోగ్రాఫర్లకు కూడా అవకాశం కల్పిస్తున్నామని, వారు కూడా ఎంట్రీలు పంపొచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఉత్తమ న్యూస్ ఫొటో విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి విభాగం కింద జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర/స్వచ్ఛ ఎన్టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధించి ఫొటో ఎంట్రీలు పంపొచ్చన్నారు. రెండో విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం – 2 ఉన్నాయని, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ (రూ. 10 వేలు), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ. 4 వేలు) బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక సెక్షన్ నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు సెక్షన్ల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చని, 2024, జూన్ 12 నుంచి 2025, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలన్నారు. ఫొటో సైజు 12%శ%10 ఉండాలని, ఫొటోలు ఎన్టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలని సూచించారు. ఒరిజినల్ ఫొటోలతో ఎంట్రీలను విజయవాడ గోపాల్‌రెడ్డి రోడ్డులోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహం ఆవరణంలో గల డీపీఆర్వో కార్యాలయంనందు అందజేయాలని, ఇతర వివరాలకు 9121215373 నంబర్లో సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# వైభవంగా ముగిసిన అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు

## - ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:



పున్నమ్మతోటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు గురువారం వైభవంగా ముగిసాయి. ఈ మేరకు ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున తెలిపారు. చివరి రోజు 5,000 మందికి పైగా అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జూలై 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహించామని.. చివరి రోజు గురువారం మహాపూర్ణాహుతి, ఆలయప్రవేశం, మహాసంప్రోక్షణ, అక్షతారోహణ కార్యక్రమాలు నిర్వ హించామన్నారు. బ్రహ్మఘోషతో కార్యక్రమం ముగిసిన్నట్లు వివరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విశేష హెూ మాలు కార్యక్రమంలో పాల్గొని.. స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించారని మల్లికార్జున తెలిపారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరించిన మంత్రి సత్యకుమార్

## ధర్మవరం నుంచి మాధవ్ కి పట్టు వస్త్రాలు

## - నిమ్మలకుంట కలను మలిచిన పెప్పెట్లు బహుకరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్


ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ గురువారం శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయానికి పర్యటనకు వచ్చారు.ఈ సందర్భంగా ఆయన్ను ఆత్మీయంగా స్వాగతించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,ధర్మవరం నియోజకవర్గపు ప్రత్యేకతను ప్రతిబింబించే అందమైన పట్టు వస్త్రాలు మరియు నిమ్మలకుంట గ్రామంలో తయారయ్యే ప్రసిద్ధి పొందిన వాల్ హంగింగ్ లెదర్ పెప్పెట్లు (చర్మ కళా ఉత్పత్తులు) బహుమతిగా అందించారు.ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనేక మంది ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాధవ్ కి అందించిన ఈ బహుమతులు ధర్మవరం ప్రాంత కళ,సంప్రదాయాల ప్రతీకగా నిలిచాయి. ముఖ్యంగా నిమ్మలకుంట చర్మ కళా ఉత్పత్తులు భారతీయ హస్తకళల గొప్పతనాన్ని చూపిస్తాయనీ, బీజేపీ నాయకత్వం స్థానిక కళలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పి.వి.ఎన్.మాధవ్, జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి అన్ని స్థాయిల్లో కృషి చేస్తానని తెలిపారు. ధర్మవరం నుంచి తమకు అందిన ఆదరణ తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు.

# నేడు టీవీ రెడ్డి రచన "అమరమ్" కవితా సంపుటి పుస్తకావిష్కరణ

## తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఐదవ వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి : టివీ.రెడ్డి




ప్రజాభూమి, అనంతపురము

స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ సమావేశ మందిరంలో తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులుటీవీ రెడ్డి రచనలో వెలువడిన "అమరమ్" అనే కవితా సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం (ఆగస్టు 1వ తేదీ) ఉదయం 10గంటలకు నిర్వహించనున్నారు. తెలుగు వెలుగు సంస్థ ఐదవ వార్షికోత్సవ సభను పురస్కరించుకొని ఈ కవితా సంపుటిని ఆవిష్కరించనున్నారు. కార్యక్రమంలో ఆ సంస్థఆధ్వర్యంలో పలువురు సామాజిక సేవ కార్యకర్తలను, సాహితీపరులను, సాహిత్య సేవ చేసిన జర్నలిస్టులను సన్మానించనున్నారు. ఈ మేరకు సంస్థ అధ్యక్షులు టీవీ.రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. సొంత లాభం కొంత మానుకొని, పొరుగు వాడికి తోడుపడవోయ్ అన్న గురజాడ అప్పారావు సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవ సంస్థను ఐదేళ్ల క్రితం ప్రారంభించి, నాటి నుంచి సాహిత్యం, సామాజికం రెండు అంశాలనూ రెండు కళ్ళుగా భావించి సేవా కార్యక్రమంలో ముందుకు వెళుతున్నామని టీవీ. రెడ్డి పేర్కొన్నారు. తమ4 సంస్థ దాతల సహకారంతో అనేక సామాజిక అంశాలపై కవితల పోటీలను నిర్వహించడం, విజేతలైన కవులను సత్కరించి, ప్రోత్సహించడం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖుల స్మృతిలో జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే కవుల పుస్తకావిష్కరణలు, సాహిత్య సేవా కార్యక్రమాల వంటి కార్యక్రమాలతో సాహిత్య సేవలో తమ సంస్థను కొనసాగిస్తున్నామని వివరించారు. అలా నేటికి ఐదు వసంతాలు పూర్తి సందర్భంగా సభను ఏర్పాటు చేసుకుని, సాహిత్య, సామాజిక సేవలను అందించిన సేవకులను సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాహిత్య పెద్దలు, ప్రముఖ సామాజిక సేవకులు పాల్గొంటారని, కనుక ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు మేధావులు, సామాజిక సేవకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# స్మశాన వాటిక సమస్యను పరిష్కరించండి: మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ కు విజ్ఞప్తి

## 25, 26, 27, 28 వార్డులలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం

## పింఛన్లపై ఎక్కువగా అర్జీలు.. త్వరలోనే మంజూరు అవుతాయన్న శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



స్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని 28వ వార్డుకు చెందిన ప్రజలు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ధర్మవరం పట్టణంలో ఆయన చేపట్టిన మీ సమస్య–మా బాధ్యత కార్యక్రమం గురువారం కూడా కొనసాగింది.25 వ వార్డు ఎర్రగుంట సర్కిల్ పార్థసారథి నగర్ సచివాలయం వద్ద,26వ వార్డు లక్ష్మీ చెన్నకేశవపురం సచివాలయం వద్ద, 27వ వార్డు ఇందిరమ్మ కాలనీ షాది మహల్ వద్ద, 28వ వార్డు కేతిరెడ్డి కాలనీ సచివాలయం వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హౌస్ మ్యాపింగ్, కొత్త రేషన్, కార్డులు పింఛన్లు ఇళ్ల స్థలాలు వంటి వాటి మీద ఎక్కువగా అర్జీలు ఇచ్చారు. స్థానిక నాయకులు ఈ సమస్యల మీద ప్రత్యేకంగా నోట్ చేసుకొని శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారులతో ఓపిగ్గా మాట్లాడి కొన్ని సమస్యలకు నిర్ణీత గడువులోగానే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్నింటి సమస్యల పరిష్కారానికి సమయం పడుతుందని స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమం ఏర్పాటుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కేతిరెడ్డి కాలనీ వాసులు తమ ప్రాంతంలో స్మశాన వాటిక సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పట్టణం మధ్యలో ఉన్న స్మశాన వాటికలో కూడా స్థలం ఉండటం లేదన్నారు.ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని శ్రీరామ్ కు విజ్ఞప్తి చేయగా.. కచ్చితంగా దీని గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి అనువైన స్థలం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తుందని శ్రీరామ్ అన్నారు.ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యల్లో చాలా వరకు పరిష్కరించదగినవి ఉన్నాయన్నారు. కొన్ని సమస్యలు ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం పట్ల వారు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత స్థానిక నాయకులు తీసుకునే విధంగా చూస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రారంభమైందని... మొత్తం అన్ని సచివాలయంలో పరిధిలో సమస్యలు స్వీకరించిన తర్వాత వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలి

## అర్బన్ సీఐ చాంద్ బాషా



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో జరగబోవు జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ చాంద్ భాషా తన సిబ్బందితో కలసి ఈ. కొత్త పల్లి, యర్రబల్లె నల్లపురెడ్డి పల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమై రాబోవు జడ్పిటిసి ఎలక్షన్లలో ఎటువం టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చినారు. అలాగే నాటుసారా. బెల్టు షాపులు , మట్కా జూదము వంటి అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా ఉండాలని తెలిపారు. ఇందుకు ఎవరైనా అతిక్రమించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దున ఎవరు గుంపులుగా ఉండరాదని సభలు , సమావేశాలు జరపరాదని తెలియజేసినారు.

# పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు సినిమాటోగ్రఫీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తో కలిసి చర్చించినట్లు వేంపల్లె కు చెందిన పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం జమ్మలమడుగు పర్యటన సందర్భంగా, గురువారం కడప కు విచ్చేసిన పర్యటక, సాంకృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ కప్పి సన్మానించారు. అనంతరం దాసరి రవిశంకర్ పులివెందుల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కోసం ఆయనతో చర్చించినట్లు తెలిపారు. అనంతరం చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్ నేతృత్వంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఆగస్టు నెలలో నిర్వహించే పలు సేవా కార్యక్రమాల పోస్టర్ ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, అతికారి కృష్ణ, జీవి రమణ, తుంగా రమణ, మైదుకూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ లక్ష్మీ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం.. క్రీడాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం లక్ష్యం..

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

ప్రజా భూమి, తిరుపతి







మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా గత మూడు రోజుల నుంచి రాష్ట్రస్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్సహంగా జరుగుతున్నాయి. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం బహుమతి ప్రధానోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. తద్వారా వారికి ఉన్నత స్థాయి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు క్రీడాభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. అందులో భాగంగా తుడా నిధులతో తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అభివృద్ధి చేస్తున్నమని తుడా ఛైర్మెన్ వెల్లడించారు.అనంతరం బ్యాడ్మింటన్ సింగల్, డబుల్,మిక్స్ విన్నర్స్ రన్నర్స్ కి బహుమతి ప్రధానం చేసి వారిని అభినందించారుచివరగా ముఖ్య అతిథులను చిత్తూరు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాట్మెంటన్ ఇంటర్నేషనల్ ప్లేయర్ కిడంబి నందగోపాల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం, దంపురి భాస్కర్ యాదవ్ క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చంద్రగిరి నియోజక వర్గంలో ప్రారంభమైన 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ..'




ప్రజాభూమి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో క్యూ ఆర్ కోడ్‌లను ఆవిష్కరించి లాంచనంగా ప్రారంభించిన జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి.ఈ సందర్భంగా భూముల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూచంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి బాబు చేసిన మోసంతో పాటు చెవిరెడ్డి కుటుంబంపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను, కక్ష సాధింపు చర్యలను వివరించాలని సూచించారు.ఎన్నికలకు ముందు ఒక మాట చెప్పి.. అధికారంలోకి వచ్చాక దానిని మాయచేసి మోసం చేయడానికి చంద్రబాబు ప్రతిపక్షంపై నీలాప నిందలు వేయడం సహజం చంద్రబాబు అంటేనే ఒక మోసం.. ఆయన ఏం చెప్పినా చేయరని జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు నుంచే చెప్పారు.. అయినా బాబు మాటలు నమ్మి జనం అతనికి అధికారం ఇచ్చారు.. అధికారంలోకి వచ్చాక చెప్పిన ఏ మాట చేయడని మరోసారి నిరూపించుకున్నారు .బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ అన్న కార్యక్రమంలో చంద్రబాబు మోసాన్ని ప్రజలకు బట్ట బయలు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి.. అప్పుడే చంద్రబాబు మళ్లీ మోసం చేశారని జనం తెలుసుకుంటారన్నారుపచ్చ పత్రికలు కథను అల్లుతాయి.. ప్రభుత్వం దానిని క్రమంగా అమలు చేస్తోంది.. ప్రతిపక్షం లేకుండా చేయాలనే కుట్రలో భాగమే ఇదంతా జరుగుతుందన్నారు. జగనన్నకు అతి దగ్గరగా వున్నందునే నా తమ్ముడు భాస్కర్‌ను అక్రమ కేసులో పెట్టి జైలులో44 రోజులుగా బధించారు.. అదే కేసులో భాస్కర్ బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఇరికించారు..26 ఏళ్ల వయస్సులో జైలుకు పంపాలని ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు అంతాఇంతా కాదు.. జైలుకు వెళ్లిన వారు రాజకీయంగా ఎదుగుతారు.. అక్రమంగా జైలుకు పంపిన వారు పతనం కాక తప్పదన్నారు.అందులో భాగంగానే సోనియాగాంధీ, చంద్రబాబులు కుట్రలు చేసి వైఎస్ జగన్‌పై 18 రకాల కేసులు పెట్టి 18 నెలల పాటు జైలుల




బంధించారు.. జైలు నుంచి బయటకు రాగానే ఒక విక్రమార్కునిలా దూసుకువచ్చి ముఖ్యమంత్రి పీఠం ఎక్కుతారన్నారు

ఈ ప్రభుత్వం మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని జైలుకు పంపుతుంది.. అందులో భాగమే ఆయన చుట్టు వున్న వారిని అక్రమ కేసుల్లో ఇరికించారన్నారుఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూచంద్రగిరి నియోజకవర్గం నుంచి ప్రాథినిత్యం వహించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారుమా కుటుంబాన్ని ప్రభుత్వం ఇబ్బందులు పెడుతున్నా.. ఏ మాత్రం భయపడకుండా మాకు అండగా నిలబడటమే కాకుండా అక్రమ అరెస్టులను నిరసిస్తూ రోడ్డు ఎక్కడం చూస్తుంటే మీ రుణం ఎన్నటికీ తీర్చుకోలేమనిపిస్తోంది అన్నారు.మా కుటుంబానికి కష్టం వస్తే మీ కుటుంబంలో ఒక్కరికి ఇబ్బంది కలిగినట్టుగా బాధపడుతూ ఆరు మండలాల్లో వేలాది మంది నాయకులు, కార్యకర్తలు పోరాడటం చూస్తుంటే కొండంత బలం నాకు అండగా నిలబడేందుకు సంతోషంగా ఉందన్నారు.

మా కుటుంబం కష్టంలో వున్నపుడు అండగా నిలిచిన ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుంటా.. మరో మూడు ఏళ్లలో పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగనన్న ముఖ్యమంత్రి అవుతారు.. ఆ తరువాత ఇప్పుడు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ మంచి చేస్తానని మాట ఇస్తున్నానన్నారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంగా ఎన్ని మోసాలు చేశారో.. ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

జగనన్న ఆదేశాలు మేరకు పార్టీలో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త గ్రామాల్లోకి వెళ్లి బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ ప్రోగ్రాం కింద అందరికీ తెలిసేలా బాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ ఎంత నష్టపోయారో వివరించాలి అన్నారు.ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు ఇస్తామన్న రూ.1500లు నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ బృతి రూ.3వేలు ఎక్కడ ఇచ్చారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చారు.. ఏ సిలిండర్‌కు డబ్బులు పడ్డాయో మహిళలను అడిగితే చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో రైతన్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా...

### ఆగస్టు 2న అన్నదాత, సుఖీభవ పథకం..

### రైత సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత..రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఆగస్టు 2వ తేదీ నుంచి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలో 46.85 లక్షల మంది రైతులకు రూ.3,174.40 కోట్లు ఆర్థిక సాయం అందుతుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం వివరాలను తెలియజేస్తూ తొలివిడతలో కేంద్రం అందజేసే రూ. 2 వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 వేలు కలిపి మొత్తం రూ. 7 వేలు అందిస్తామన్నారు. అదే విధంగా 2వ విడతలో మరో రూ. 7 వేలు, 3వ విడతలో రూ. 6 వేలు, ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. అర్హులైన రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందుతుందన్నారు. ఈ నగదు జమవల్ల వేలాది రైతులకు ఉపసమనం కలగనుందన్నారు.ఏలూరు జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 1,51,694 మంది రైతులు ప్రయోజనం పొందుతారన్నారు. నూజివీడు నియోజకవర్గంలో 33,405 మంది రైతుల ఖాతాలకు ఆగస్టు 2వ తేదీనే అన్నదాత సుఖీభవ సొమ్ము జమకానుందన్నారు.

## విద్యార్థినికి వీల్ చైర్ నాగేశ్వరావు మాస్టర్ బహుకరణ

ప్రజా భూమి, జంగారెడ్డిగూడెం




ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం లోని శ్రీనివాసపురం గ్రామములో ఉన్న ఉన్నత పాఠశాల యందు ఆరవ తరగతి చదువుతున్న మోటూరి హర్షిత అనే విద్యార్థినికి రెండు కాళ్లు ఉన్నా పనిచేయవు.ఆమెకు ఏలూరు జిల్లా స్కౌట్ ట్రైనింగ్ కమిషనర్ మరియు తెలుగు ఉపాధ్యాయులు బిరుదుగడ్డ నాగేశ్వరరావు విద్యార్థినికి వీల్ చైర్ సొంత ఖర్చులతో అందజేశారు . విద్యార్థినికి తల్లిదండ్రులు లేరు, అమ్మమ్మ తాతయ్య దగ్గర ఉంటుంది. వారు వృద్ధులు వారు, ప్రభుత్వమిచ్చే పెన్షన్ తోనే వారు బ్రతుకుతున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఇరపా గంగాదేవి నాగేశ్వరరావు ని అభినందిస్తూ,భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా మరెన్నో సేవలు చేసి మన పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు . కార్యక్రమం నందు ఉపాధ్యాయులు,ప్రకాశరావు,రవీంద్రరావు,వెంకటరావు, ఖండియా,ఇందిర ప్రియదర్శిని లక్ష్మణరావు, రాణి, రాధ,స్వర్ణ,శ్రీనివాస్,విద్యార్థులు పాల్గొన్నారు.

## కోట మండలంలో వైసీపీకి తిరిగు లేదు :శక్తి వంచన లేకుండా పని చేద్దాం

### వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్

ప్రజాభూమి, కామవరపుకోట



కోట మండలంలో వైసీపీ పార్టీకి తిరుగు లేదని, ఎవరికివారు శక్తి వంచన లేకుండా పనిచేద్దామని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరుముచ్చు గోపాల్ యాదవ్ అన్నారు. కామవరపుకోట మండల వైసీపీ మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ వైసీపీ రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి గోరుముచ్చు గోపాల్ ని వారి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ సత్యనారాయణ ని షాలువ తో సన్మానం చేశారు. మండల రాజకీయాల పై వారిద్దరూ చర్చించారు. పార్టీ కార్యక్రమం లో యాక్టివ్ అవుతానని వైసీపీ బలోపేతం చేయడానికి కష్టపడి పని చేస్తా అని గోపాల్ చెప్పారు.ఈ కార్యక్రమం లో మోరంపూడి సత్యనారాయణ మందలపు కృష్ణారావు , సొసైటీ మాజీ అధ్యక్షులు గుర్రాల రవికుమార్ టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్ , గోరుముచ్చు శ్రీను , తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం , కొమ్మిన నరేష్ , రామన్న పాలెం ఉప సర్పంచ్ నార్ని సతీష్, నార్ని శ్రీను ,సర్వేషవారావు మహేష్ పాల్గొన్నారు..

## మండలంలో అదనంగా పెన్షన్లు 55 మంజూరు:ఎంపీడీవో నిఖిల్

ప్రజాభూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లిలో కొత్తగా మంజూరైన 55 స్పౌస్ పెన్షన్ల పంపిణీ ప్రారంభం అవును ఉన్నాయని ఎంపీడీవో నిఖిల్ చెప్పారు.జీలుగుమిల్లి మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా 01 ఆగస్టు 2025 నుండి కొత్తగా మంజూరైన 55 స్పౌస్ పెన్షన్లు రెగ్యులర్ పెన్షన్లతో కలిపి పంపిణీ చేయబడుతున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్పౌస్ కేటగిరీ కి మంజూరు చేసిన పెన్షన్ల ప్రకారం, అర్హత కలిగిన వితంతువులు తమ మరణించిన భర్తల పెన్షన్‌ను కొనసాగిస్తూ రూ.4,000 ప్రతినెలా పొందనున్నారు.ఈ కొత్త పెన్షన్లు జూలై నెలాఖరు నాటికి జీలుగుమిల్లి మండలంలో మంజూరయ్యాయి. పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు మరియు గ్రామ సచివాలయాల ద్వారా ఈ పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నారు. ఆగస్టు ఒకటో తేదీని వీరందరికీ అందించినట్లు చెప్పారు.

## ద్విచక్ర వాహనలు తనిఖీ చేసిన 3 టౌన్ పోలీసులు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి




ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతినగర్ పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్నారు .తనిఖీల్లో భాగంగా సెకండ్ హ్యాండ్ వెహికల్స్ కొనుగోలుదారులను గుర్తించి వారి వద్దనున్న పత్రాలను పరిశీలిస్తూ, వారికి సెకండ్ హ్యాండ్ వెహికల్స్ ను కొనటం వలన దొంగతనాలకు పాల్పడిన వాహనాలను సి బుక్కులు మార్చేసి ఇంజన్ నెంబర్లు మార్చేసి సెకండ్ హ్యాండ్ వెహికల్స్ లో అమ్ముతున్నట్టు సమాచారం అటువంటి వెహికల్స్ ను గుర్తించి రెండు రోజుల క్రితం జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో గుర్తించిన దొంగ తనం చేసిన వెహికల్స్ ను గుర్తించి పోగొట్టుకున్న వాహనదారులకు అందజేయడం జరిగిందని వాహనదాలకు తెలియజేశారు ,మీరు వాహనాలు కొనుగోలు చేసినప్పుడు ఒకటికి పది సార్లు మీ వాహనాలను చెక్ చేసుకోవాల్సిందిగా మూడవ పట్టణ ఇన్స్పెక్టర్ వి కోటేశ్వరరావు తెలిపారు. సరైన పత్రాలు , హెల్మెట్ లేని వారికి జరిమానాలు జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో మూడో పట్టణ పోలీస్ సి ఐ కోటేశ్వరరావు ,ఎస్ ఐ. పి అప్పారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## ఛలో “కోయ్ త్తోర్ పండూం దక్కట్ - కూనవరం”

### (ఆదివాసి గిరిజన సంఘం)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కోయ్ త్తోర్ పండూం దక్కట్ – కూనవరం” కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్, నాయకులు కారం సుందరయ్య, పులి బొజ్జీలు పిలుపునిచ్చారు. గురువారం విఆర్ పురం మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో పాఠశాలలో ప్రచారం నిర్వహించడం జరిగిందని, కనుమరుగవుతున్న ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. ఆదివాసి ఆటపాట మరియు అనేక రకాల నృత్యాలు చేయబడతాయని, ప్రపంచవ్యాప్తంగా జరిగే ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీలంతా కోయ్ త్తోర్ పండూం దక్కట్ – కూనవరం” కార్యక్రమానికి తరలివచ్చి మన ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు ఆసు.లక్ష్మయ్య, గొర్రె రాజు, వుయికా దుర్గారావు, కారం.ధర్మరాజు, ఆత్మకూరి కాంతారావు, బొప్పెన రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో గన్నవరం - నల్లజెర్ల మధ్య జాతీయ రహదారి-16పై రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్రం చర్యలు.

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఏపీలోని గన్నవరం – నల్లజెర్ల మధ్య జాతీయ రహదారి–16పై రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని పార్లమెంట్ వర్షాకాలం సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవేల మంత్రి నితిన్ గడ్కరీ శుక్రవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.గన్నవరం నుండి నల్లజెర్ల వరకు జాతీయ రహదారి–16పై సగటున ప్రతి రోజు రోడ్డు ప్రమాదం జరుగుతున్న విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాలేదని, రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి సమీకరించిన సమాచారం ఆధారంగా ‘భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు’ అనే వార్షిక నివేదిక రూపొందిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. గత ఐదేళ్లలో గన్నవరం – నల్లజెర్ల మార్గంలో మొత్తం 1614 ప్రమాదాలు, 254 మరణాలు సంభవించినట్లు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నివేదికలో పేర్కొందని కేంద్ర మంత్రి వెల్లడించారు. గన్నవరం – నల్లజెర్ల మధ్య మార్గాన్ని కాంట్రాక్టర్లు, కన్సెషనర్లు ఒప్పంద నిబంధనల ప్రకారం ట్రాఫిక్‌కు అనువుగా నిర్వహిస్తున్నారని, కొన్ని చోట్ల భూముల సెటిల్‌మెంట్లు ఏర్పడినప్పుడు వెంటనే వాటిని సరి దిద్దే చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర మంత్రి బదులిచ్చారు. ప్రమాదాలను నివారించడానికి సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, భద్రతా వంటి అవగాహన కార్యక్రమాలు కార్యక్రమాలు చేపడుతున్నారని, జిల్లా పోలీసు శాఖ, పరిపాలనా అధికారులతో కలిసి రోడ్డు భద్రతపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిరంతరంగా సమర్థవంతమైన చర్యలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి మంత్రి స్పష్టం చేశారు.

## అర్హులైన ప్రతి రైతుకు ‘అన్నదాత సుఖీభవ’ పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారారాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



అర్హులైన ప్రతీ రైతుకు ‘అన్నదాత సుఖీభవ’ పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ‘అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్’ పథకం అమలుపై గురువారం సచివాలయం నుండి వివిధ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఏలూరు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆగష్టు,2వ తేదీన ‘అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్’ కింద 3174. 4 కోట్ల రూపాయలను రాష్ట్రంలోని 46 లక్షల 85 వేల 831 మంది రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ‘అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్’ పథకం మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం 5 వేల రూపాయలు చొప్పున, కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపాయలు చొప్పున మొత్తం 7 వేల రూపాయలను అర్హులైన రైతులకు అందించడం జరుగుతుందన్నారు. అర్హుడైన చివరి రైతు వరకు ‘అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్’ పథకంను వర్తింపచేయాలన్నారు. ‘అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్’ కార్యక్రమాన్ని జిల్లా, గ్రామ స్థాయిలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను, రైతులను భాగస్వాములను చేయాలన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు , విత్తనాలు, ఎరువులు పంపిణీ, ‘అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్’, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాయితీతో సాగులో యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం, తదితర అంశాలను రైతులకు, ప్రజలకు తెలియజేయాలన్నారు. నీటి పరిరక్షణ, నీటి నిర్వహణ ప్రధానమైనన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతీ రైతుకు ‘అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్’ పథకం అమలయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇరిగేషన్ శాఖ ఎస్ఈ నాగార్జున, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, సిపిఒ వాసుదేవరావు, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ జెడి లు డా. గోవిందరాజులు,నర్సయ్య, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ .భానుప్రతాప్, డిపిఓ కె. అనురాధ, డిఎంహెచ్ఓ డా.పి.జె. అమృతం, ప్రభృతులు పాల్గొన్నారు.

## బలమైన నాయకత్వంతో ఓటమి త్రయం విజయాలతో ముందుకెళ్తుంది: ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



బలమైన నాయకత్వంతో కూటమి త్రయం అద్వితీయ విజయాలతో ముందుకెళ్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు.నియోజకవర్గంలో కూటమి గెలుపునకు అహర్నిశలు శ్రమించిన ప్రతిఒక్క నాయకునికి సమయానుకూలంగా న్యాయం చేస్తామనీ, సుముచిత స్థానాన్ని కల్పించి గౌరవిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఏలూరు టౌన్ రైతుల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా టిడిపి నాయకులు అమరావతి అశోక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఏలూరులోని ఒక ఫంక్షన్ హాల్లో ఆయన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఛైర్మన్‌గా అమరావతి అశోక్‌తో పాటూ పర్సన్ ఇన్‌ఛార్జులుగా మేడపల్లి యేసుబాబు, బుద్దా నాగేశ్వరరావుల పేర్లను చదివి వినిపించిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, వారితో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం అశోక్‌తో పాటూ పర్సన్ ఇన్‌ఛార్జులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సాధించడం కంటే నిలబెట్టుకోవడం గొప్పని వ్యాఖ్యానించారు.కష్టించిన వారికి న్యాయం చేసేందుకు తాను ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నానని, భవిష్యత్తులో కష్టపడిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తానంటూ పార్టీ శ్రేణుల కరతాళధ్వనుల మధ్య ఆయన హామీ ఇచ్చారు. బీజేపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మంచి చేసేవిధంగా పదవులు పొందిన వారు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి పరిశీలకులు మీరావలీ, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధక & మహిళల అక్రమ రవాణా నిరోధక చట్టంపై అవగాహన సదస్సు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం మరియు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక మరియు మహిళల అక్రమ రవాణా నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం ను గురువారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) సిహెచ్. గోపాలకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్(ఎస్ఐ) రమేష్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శక్తి ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలని, స్త్రీలకు లైంగిక వేధింపులు ఎదురైతే ఈ యాప్ ఉపయోగపడుతుందని, మాదక ద్రవ్యాలు బానిస అయితే వివిధ రకాలైన చెడు అలవాట్లు, చెడు ఆలోచనలు మరియు స్వీయ నియంత్రణను కోల్పోతారని, ప్రతి విద్యార్థి దీనిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్ ప్రణాళికలు వేసుకోవాలన్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులు గోపాలకృష్ణ, రమేష్ లను అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్, సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు, ఎస్.అపనమ్మ, కె. శకుంతల, ఎం.నాగ మోహన్ రావు, బి.శ్రీనివాసరావు, ఆర్.మౌనిక, పి. మౌనిక, ఎన్. ఆనంద్, ఎన్ వివిఎస్ఎన్ మూర్తి, సంగం నాయుడు, శీనయ్య, సుబ్బారావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతుల గోడపత్రికలు ఆవిష్కరణ

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నంద్యాల పట్టణంలో ఆగస్టు 4, 5, 6 తేదీలలో జరిగే పి డి ఎస్ యు రాష్ట్ర విద్య, వైజ్ఞానిక తరగతుల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ప్రగతిశీలవిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బన్నే వినోద్ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినప్పటికీ ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. తొమ్మిది రకాల బడులను తీసుకువచ్చి, విద్యావ్యవస్థను గందరగోళం చేసి, ప్రాథమిక విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి అడుగులు వేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకపోవడం అత్యంత దుర్మార్గపు చర్య అన్నారు. దీనివలన పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. కావున ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులను చైతన్యవంతం చేయడానికి పి డి ఎస్ యు రాష్ట్ర కార్యవర్గం నంద్యాల పట్టణంలో ఆగస్టు 4, 5, 6 తేదీలలో విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కోర్స దానియేలు, ఇరపా కార్తీక్, మండ్రు రాజారెడ్డి, నూపా గణేష్, మాడే మనోజ్, మండ్రు రాజారెడ్డి, తుర్రం రామ్ చరణ్, సుండ్రు అనిల్, గురుగుంట్ల లచ్చిరెడ్డి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ చైర్ పర్సన్ సునేత్ర దేవికి ఘన సత్కారం

ప్రజాభూమి,సామర్లకోట,

సామర్లకోట ఇన్చార్జి మున్సిపల్ చైర్ పర్సన్ గా నియమితులైన రెండో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గోకిన సునేత్రాదేవి నీ గురువారం కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కౌన్సిల్ అత్యవసర సమావేశం అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్, సీనియర్ కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇంచార్జి చైర్ పర్సన్ గోకిన సునేత్రాదేవి నీ కౌన్సిలర్లు పూలమాలలు దుసాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు రెడ్నం సునీత, పాలి క కుసుమ, కాళ్ళ శ్యామల, మర్రి శేషారావు, బలుసు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



## నూతన బస్సులను ప్రారంభించిన శ్రీ భారతి కరస్పాండెంట్ సుంకర వీరబాబు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



విలువలతో కూడిన విద్యను అందించడమే భారతి విద్యాసంస్థల లక్ష్యమని ఆ సంస్థల అధినేత సుంకర వీరబాబు చెప్పారు.మండలంలోని రాచపల్లి అడ్డరోడ్డు వద్ద అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర ఆలయంలో భారతి విద్యాసంస్థలు నూతనంగా కొనుగోలు చేసిన రెండు స్కూలు బస్సులను గురువారం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య పూజలు నిర్వహించి ఆ విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు ప్రారంభించారు.తమ విద్యాసంస్థలలో ప్రత్తిపాడు, కిర్లంపూడి,ఏలేశ్వరం,శంఖవరం మండలాలకు చెందిన 1500 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తుండగా 150 మంది సిబ్బంది పనిచేస్తున్నారనీ చెప్పారు. వ్యక్తి నిర్మాణ విద్య ప్రాధాన్యతగా భావించి ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన నిర్వహిస్తున్నామన్నారు.నేటి పోటీ ప్రపంచానికి అనుకూలంగా విద్యార్థుల సామర్థ్యాలు పెంపుదల విద్యాభివృద్ధి లక్ష్యంగా తమ విద్యాసంస్థలు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయని ఆయన తెలిపారు.

## ప్రత్తిపాడు అఖిల్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



అఖిల్ ఐఐటి టాలెంట్ స్కూల్,అఖిల్ జూనియర్ కళాశాల అధినేత ఇనకోటి గంగాధర్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి అనుబంధ సంస్థ సత్య ఐ కేర్ సౌజన్యంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అఖిల్ పాఠశాల,కళాశాల విద్యార్థులతో పాటు పలువురు సిబ్బందికి కంటి వైద్య నిపుణులు ఉచితంగా వివిధ రకాల కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా అవసరమైన వారికి స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ కళ్ళజోళ్ళు ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా అఖిల్ స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సత్య ఐ కేర్ ఆసుపత్రి వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత,పాఠశాల అధ్యాపక బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మచ్చ నాగయ్యకు విప్లవ జోహార్లు

### ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నకుల వీరాంజనేయులు

ప్రజాభూమి జగ్గంపేట



1970వ దశకంలో పి డి ఎస్ యు విజృంభణ విద్యార్థి నాయకుడిగా విప్లవ జీవితం ప్రారంభించిన కామ్రేడ్ మచ్చ నాగయ్య నిఖార్సయిన విప్లవకారుడుగా, నీతి నిజాయితీలతో అమలాపురంలో అసువులు బాసాడు .ఆ కామ్రేడ్ కు గురువారం జగ్గంపేట మండలం రామవరం గ్రామం రంగవల్లి నగర్ లో ఆంధ్రప్రదేశ్ రైతు-కూలి సంఘం, పి డి ఎస్ యు (విజృంభణ) సంఘాలు విప్లవ జోహార్లు అర్పించాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గోదావరిలోయ విప్లవోద్యమంలో సంభవించిన అనేక చీలిక పీలికల్లో సెంటిమెంటల్ గా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రాజకీయాలతో కొనసాగుతూ వచ్చాడు. బూర్జువ జీవితాన్ని, వ్యక్తిగత రాగద్వేశాలను ఏనాడు దరికి చేరనీయకుండా, ఎర్రజెండానే నమ్ముకుని బతికాడు అని ఆయన తెలిపారు. జీవితం-మరణం రెండూ కూడా ఆయన దృష్టిలో సాధారణ అంశాలు గానే కొనసాగాయని అన్నారు. అందుకే కామ్రేడ్ నాగయ్య విప్లవ జీవితాన్ని ఎత్తుపెడుతూ, ఆయన ఆదర్శాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళులు అని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, అర్జున్,లక్ష్మి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, మౌలిక సదుపాయల కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యం...

### ఎమ్మెల్యే, డిసి సిబి చైర్మన్ లచే పిఎసిఎస్ ప్రమాణం

ప్రజాభూమి సామర్లకోట,



సంక్షేమం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు అన్నారు. సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మదేవం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఎమ్మెల్యే చినరాజప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలంతా అనేక విధాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటూ వచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో పేద, సామాన్య ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారు అన్నారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అన్నారు. అభివృద్ధిని ఓర్వలేక వైసీపీ నేతలు లేనిపోని విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. ప్రజల వాటిని నమ్మవద్దని ఈ సందర్భంగా వారు తెలిపారు. సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని దానిని రానున్న రోజుల్లోనూ రాష్ట్ర ప్రజలు చూస్తారని వారన్నారు. అయితే గ్రామంలో నెలకొన్న అన్ని సమస్యలను సాధ్యమైనంతవరకు త్వరితగతిన పరిష్కరించనున్నట్టు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలంగా పెద్దాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని గ్రామ ప్రజలకు వివరించారు.

## ముద్రగడ ఆరోగ్యం బాగుండాలని బాల్ హెూమ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

### ప్రార్థనలో పాల్గొన్న వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్

ప్రజాభూమి ఏలేశ్వరం,



కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయితీ 3వ వార్డులో బాల్ హెూమ్ చర్చిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు పేకల జాన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి,వైసిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడాలని క్రైస్తవ సంఘ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసారు.ఈ సందర్భంగా పలువురు సంఘ పెద్దలు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం క్షీణించడం మమ్ములను ఎంతగానో ఆందోళనకు గురి చేసిందన్నారు.ఆయన హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం మెరుగుపడిందని విన్నామన్నారు. అయితే ఇంకా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో బాల్ హెూమ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు సంఘ పెద్దలు తెలిపారు.ఈ ప్రత్యేక ప్రార్థనల్లో నగర పంచాయితీ 3వ వార్డు కౌన్సిలర్,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ బత్తిన శ్రీను,పట్టా సుబ్బారావు, కొండబాబు,సత్యనారాయణ,లోగీసు శేఖర్,గూడవల్లి చక్రం,రాచర్ల రమేష్,రామకృష్ణ పాల్గొన్నారు

## పోష్ ఎక్ట్ పై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలి...ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డా. సునీత

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం నందు మహిళా సాధికారిత కమిటీ ఆద్వర్యంలో పోష్ ఎక్ట్ పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత అద్యక్షత వహించి పనిచేసే ప్రదేశాలలో మహిళల పై లైంగిక దాడులు జరగకుండా చూడాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని ఈ లైంగిక దాడుల గూర్చి ప్రొటెక్షన్ ఒఫ్ సెక్సువల్ హర్రస్మెంట్ ఎక్ట్ (పోష్) ఉన్నదని విషయం ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, అవసరమైనప్పుడు భయపడకుండా ఇంటర్నల్ కమిటీ కి తెలియపరచాలని స్వేచ్ఛ, సురక్షితమైన వాతావరణంలో బ్రతికే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని దాన్ని వినియోగించుకోవాలని కోరారు. అదే విదంగా అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని, మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియపరిచారు. ఏలేశ్వరం అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఒఫ్ పోలీసు నూక రాజు మాట్లాడుతూ ఏమైనా ఇబ్బంది కలిగినప్పుడు మీ ఇంటర్నల్ కమిటీక్షి తెలియపరిచి ఉండాలని, తరువాత సమాచారం సంబందిత పోలీసు స్టేషన్ లో ఇవ్వాలని కోరారు. హెడ్ కానిస్టేబుల్ గాయత్రి మాట్లాడుతూ అమ్మాయిలు ఏ సందర్భలోను అబ్బాయిలకు మోసగించే అవకాశం ఇవ్వకూడదని తెలియపరిచారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు కె సురేష్, డా. మదీనా, డా. శివ ప్రసాద్, విమెన్ ఎమ్పొవెర్మెంట్ కన్వెనర్ శ్రీ లక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగారాజు, సతీశ్, రాజేశ్ విమెన్ ఎమ్పొవెర్మెంట్ సభ్యులు కుమారి మేరీ రోజలీనా పుష్పా అధ్యాపకేత సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం నగర పంచాయితీ కమిషనర్ సత్యనారాయణ పై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ రావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా కోర్టు ధిక్కారణకు పాల్పడుతున్న ఏలేశ్వరం నగర పంచాయితీ కమిషనర్ సత్యనారాయణ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు గురువారం డిమాండ్ చేశారు.కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ఏలేశ్వరంలో గొల్లలమెట్ట నందు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 92/1 లో 10 సెంట్లు భూమిని తంగేటి వీరబాబు అనే వ్యక్తి ఆక్రమించి భవన నిర్మాణం చేపట్టారని,ఈ విషయాన్ని కమిషనర్ సత్యనారాయణ కు తెలియజేసినా ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు కడుతుంటే అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేస్తూ ఉండటం పై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయని ఆక్షేపించారు.భవన నిర్మాణపు పనులు జరుగుతున్నా సరే నిర్మాణపు పనులు ఆపేసినట్లు హైకోర్టుకు చెప్పడం జరిగిందని,మళ్ళీ అదే కమీషనర్ డూప్లికేట్ పట్టా ఉందని కూడా కోర్టుకి చెప్పడం తో పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయన్నారు .అధికార పార్టీ అండ దండలతో ప్రభుత్వ నిబంధనలను నిర్వీర్యం చేస్తున్న ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనరు పై కోర్టు ధిక్కరణ కేసు వేయడానికి సిద్ధం గా ఉన్నామని కొసిరెడ్డి గణేష్ తెలిపారు. మహిళా నాయకురాలు గండేటి నాగమణి మాట్లాడుతూ నగర పంచాయితీలో పలుచోట్ల అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు నాగులపల్లి శంకర్,గోనాపు సాయి, వల్లి కొండలరావు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ నిలుపుదల చేసే వరకు మాల సామాజిక వర్గం శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఆర్.ఎస్ రత్నాకర్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ఎస్సీ వర్గీకరణ,దళితుల ఐక్యతపై దేశవ్యాప్త కుట్ర జరుగుతుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఆర్.ఎస్ రత్నాకర్ ఆరోపించారు.కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై పెద్ద కుట్ర జరుగుతుందన్నారు.ఎస్సీ వర్గీకరణను మొట్టమొదటిసారిగా పంజాబ్,హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం బీజం నాటిందని ఆరోపించారు.దీన్ని దేశం మొత్తం మీద మోడీ దళితుల్ని విభజించి పాలించాలనే దురుద్దేశంతో దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్నాడని ఆరోపించారు.వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను ఎస్సీ జాబితాలో ఉన్న 1108 మంది ఎస్సీ కులాలకు ఎలా పంచుతారని మోడీని ప్రశ్నించారు.అలాగే తెలుగు రాష్ట్రాల్లో 59 కులాలకు చంద్రబాబు,రేవంత్ రెడ్డి ఎలా పంచుతారని,ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించారు.చంద్రబాబు మాల సామాజిక వర్గంపై పగ తీర్చుకుంటుంటే మాలల హెూల్సేల్ మేనమామ జగన్మోహన్రెడ్డి మాలలకు అన్యాయం జరుగుతూ ఉన్న ముద్దులతో సరిపెట్టడం తప్ప ఏనాటికి స్పందించలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయి పోయాయని, చేసేదే ముందని అనుకోకుండా ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైనా ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనని ఆయన అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు.ఎస్సీ వర్గీకరణ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకునే వరకు శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.లేనిపక్షంలో మాల సామాజిక వర్గం భవిష్యత్తులో ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు కూచికొండ బాబు,నెల్లి సూరిబాబు, తనికెళ్ళ నాని,యమ్ముల సత్తిబాబు పాల్గొన్నారు.

## సముద్రం కోతకు గురైన ఉప్పాడ తీరప్రాంత 156 మంది మత్స్యకార కుటుంబాలకు 10 కేజీల బియ్యం పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సముద్రం కోతకు గురైన ఉప్పాడ తీర ప్రాంత ప్రజలకు మరియు మత్స్యకార కుటుంబాలకు ఉప్పాడ సచివాలయం నందు కూటమి ప్రభుత్వం సుమారు 156 మంది మత్స్యకారుల కుటుంబాలకు రెవిన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 10 కేజీల బియ్యంని సహాయంగా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలకు ఇచ్చిన మాట ప్రకారం సముద్రం కోతకు గురి కాకుండా వారి అడ్డుగా ఒక వాలును నిర్మించడం జరుగుతుందని, దానికి సంబంధించిన పనులను ఒక్కటిగా చేసుకుంటూ వస్తున్నామని, అలాగే మత్స్యకారులకు ఎంతగానో ఉపయోగపడే జిపిఎస్ లైటింగ్ బాక్సు సుమారు 600 శాంక్షన్ అయ్యాయని వాటిని కూడా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.అభివృద్ధి అంటే అది పవన్ కళ్యాణ్ వాళ్లనే జరుగుతుందని అది అందరూ తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాడా పిడి ఎన్.వి.వి.సత్యనారాయణ,ఈస్టర్ గోదావరి డెల్టా ఛైర్మన్ మురాలశెట్టి సునీల్,డా జ్యోతుల శ్రీనివాసు, చెల్లిబోయిన సతీష్,మత్స్యకార నాయకులు గంటవిజయకుమార్, సూరరా నాగేశ్వరావు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు కె.గౌరిమణి,అమల,బీసీ నాయకులు నక్క బద్రి,డా బి.ఎన్.రాజు,ఎం.కొండయ్య, ఎం.లోవరాజు,కె.శ్రీను, ఎన్.ప్రభాదాసు, వి.కొండబాబు, ధనబాబు,సింహాద్రి, జనసేన నాయకులు కూటమి నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పని చేసిన వ్యక్తి డిప్యూటీ ఎంపీడీవో మేడవరపు సూర్య భాస్కరరావు

ప్రజా భూమి జగ్గంపేట



ఉద్యోగ భాద్యతలను అంకిత భావంతో పని చేసిన వ్యక్తి మేడవరపు సూర్య భాస్కరరావు అని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు, జగ్గంపేట ఎంపిపి అత్తులూరి నాగబాబు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం అన్నారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఓ గా పని చేసిన సూర్య భాస్కరరావు గురువారం పదవి విరమణ చేశారు. స్థానిక గోకవరం రోడ్డులోని శివ పార్వతి ఫంక్షన్ హాల్ లో జగ్గంపేట ఎంపీడీవో ఏవీఎస్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన సభకు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. 1981 సంవత్సరంలో బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో లైబ్రేరియన్ జాయిన్ అయ్యిన సూర్య భాస్కరరావు వివిధ మండలాల్లో పంచాయితీ కార్యదర్శి గా పనిచేశారు. అలాగే ఈఓ పి ఆర్డీ గా పదోన్నతి పొంది వివిధ మండలాల్లో పనిచేసి జగ్గంపేట లో పదవి విరమణచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో మేడవరపు సూర్య భాస్కరరావు, నాగ సుజాత దంపతులను పూలమాలతో, శాలువాలతో సత్కరించి పలువురు జ్ఞాపిక అందించారు. ఈ సన్మాన సభలో అతిథులు మాట్లాడుతూ అతి తక్కువ సమయం జగ్గంపేట లో పనిచేసిన అందరి మన్ననలు పొందారని. అంకిత భావం, క్రమశిక్షణతో 43 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని ఆయనతో పాటు వివిధ ప్రాంతాల్లో పనిచేసిన ఉద్యోగులు జగ్గంపేట చేరుకుని ఘనంగా సన్మానించారు. సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ 43 సంవత్సరాల సుదీర్ఘకాలం నాకు అన్ని విధాలా సహకరించిన నా సహచర ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట గండేపల్లి ఏపీవోలు, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, రాజపూడి, మల్లిశాల, సర్పంచ్ లు బుసాల విష్ణుమూర్తి, సర్వసిద్ధి లక్ష్మణరావు, తదితర సర్పంచ్లు, టిడిపి నాయకులు, మండలంలోని పంచాయతీ సెక్రెటరీలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోపాలపురం సొసైటీ త్రిసభ కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండారు శ్రీనివాస్..

ప్రజా భూమి రావులపాలెం



రావులపాలెం మండలం గోపాలపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఎ సి ఎస్ ) చైర్మన్ గా జనసేన పార్టీ తరపున ఓదూరి శ్రీరాములు (శివ) నేడు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ గారు పాల్గొని చైర్మన్ ఓదూరి శ్రీరాములు (శివ),మెంబర్లు అప్పన వెంకటరావు, కుడిపూడి శ్రీరామకృష్ణ చేత ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు

ప్రజాభూమి



## విజయోత్సవ ర్యాలీకి తరలిన లేపాక్షి బిజెపి నాయకులు

ప్రజాభూమి, లేపాక్షి




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిని నూతనంగా చేపట్టిన పివిఎన్ మాధవ్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా లేపాక్షి మండల బిజెపి నాయకులు అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో పుట్టపర్తికి తరలి వెళ్లారు. సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా పుట్టపర్తిలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ లో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొని బిజెపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతారన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్త మాధవ్ కు బిజెపి అధ్యక్ష పదవి ఇవ్వడం హర్షదాయకమన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడికి స్వాగతం పలికేందుకు లేపాక్షి మండలం నుండి బిజెపి నాయకులు ఆదిమూర్తి,నాగార్జున రెడ్డి, బద్రి, అరవింద్, దత్తు రెడ్డి, నాగేంద్రబాబు, గోపాల్, నాగరాజు, రవిశంకర్, సీనప్ప, గంగప్ప పాల్గొన్నారు.

## సీతారాముల దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురంమున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి దండు రోడ్డులో సీతారాముల దేవాలయ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ భూమిపూజ నిర్వహించి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిం చారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ హరీశ్ కుమార్, ఆలయ ధర్మ కర్త శ్రీరామప్ప, కోశాధికారి మారుతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునకు స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి

### -శుభాకాంక్షలు తెలిపిన పాలకవర్గం, అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న వి. మల్లికార్జునకు ప్రభుత్వం స్పెషల్ గ్రేడ్ కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు గ్రేడ్ వన్ కమిషనర్ గా ఉన్న ఆయన ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తింపు పొందిన హిందూపురంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రేడ్ వన్ కమిషనర్ స్థాయి నుండి స్పెషల్ గ్రేడ్ స్థాయికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తో పాటు పలువురు పాలకవర్గ సభ్యులు కమిషనర్ మల్లికార్జున ను సన్మానించి స్వీట్లు తినిపించారు. అదేవిధంగా వివిధ విభాగాలకు చెందిన మున్సిపల్ అధికారులు మల్లికార్జున కు శుభాకాంక్షలు తెలియజేశారు. దీనికి తోడు కారుణ్య నియామకాలు పకడ్బందీగా నిర్వహించడం, పదోన్నతి రావడం పట్ల సిఐటియు నాయకులు కమిషనర్ మల్లికార్జున ను సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, హిందూపురం పట్టణ అభివృద్ధికి మరింత ఉత్సాహంగా అందరి సహకారంతో పని చేస్తానన్నారు. ప్రజలు సైతం పట్టణ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

## ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని ఉపకారాగారాన్ని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలతో ఏ ఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపకారాగారంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉండి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఉపకారాగారంలో భోజనం, నీరు, వైద్యం తదితర పరిశీలించారు. రిమాండ్ ఖైదీల కోసం తయారుచేసిన ఆహార పదార్థాలను న్యాయమూర్తి పరిశీలించారు. అలాగే జైలు గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార అధికారి హనుమన్న, న్యాయవాది నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, పి.ఎల్. వి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో నందమూరి బాలకృష్ణను కలిసిన ఎంపి అంబికా

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



కేంద్ర మంత్రులను వివిధ అంశాలపై చర్చించడానికి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన నటసింహం, హిందూపురం శాసనసభ్యులు, తనకు అత్యంత ఆప్తులు అయిన పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణను గురువారం న్యూఢిల్లీలోని టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణకు శాలువా కప్పి స్వాగతం పలికామన్నారు. అలాగే, హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి, నిధులు మంజూరు, ఇతర సమస్యల పరిష్కారాలు కోసం ఢిల్లీలో పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లాను, కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కలిశారు. ఈ కార్యక్రమంలో సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి

### -పదవీ విరమణ పొందిన అసిస్టెంట్ కమిషనర్ కు సత్కారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉద్యోగులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా గురువారం మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్యాలయంలో ఇప్పటి ఇప్పటివరకు అసిస్టెంట్ కమిషనర్ చేసిన సేవలను ఎందరికో ఆదర్శమని కొనియాడారు. అసిస్టెంట్ కమిషనర్ శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని, వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అయూబ్, ఎం.ఈ. దస్తగిరి, డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. లు జనార్ధన్, శంకర్, మేనేజర్ ఆనంద్ కుమార్, ఏ.ఏ.ఓ. శోభన్ రెడ్డి, జే.ఏ.ఓ. మనోహర్, టీ.పి.ఎస్. చంద్రమ్మ, ఆర్.ఓ. విజయ భారతీ, శానిటరీ ఇన్ పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, హెల్త్ అసిస్టెంట్ కేశవ, ఆర్.ఓ. లు, సీనియర్ అసిస్టెంట్ లు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంకుని గుర్తించాలి: ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత శాధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో అహుడా విభాగం లోని ప్రణాళిక ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గురువారం నిర్వహించే ఈ సమావేశంలో ఇప్పటివరకు అహుడ అభివృద్ధి పనులపై జరిగిన పురోగతిపై ఇన్చార్జి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ని ఎక్కువగా గుర్తించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎం ఐ జి లేఔట్ లలో జరిగిన అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. అనంతపురం, మడకశిర, కళ్యాణ్ దుర్గం, గుత్తి, పుట్టపర్తి హిందూపురం, పెనుగొండ తదితర ప్రాంతాలలో అహుడా కు సంబంధించి చేపట్టిన చర్యలు ప్రస్తుత స్థితిగతులను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనుమతులేని క్రమబద్దీకరణ చేసుకొని వారిపై జిల్లా పంచాయతీ అధికారి సమన్వయం చేసుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకునే విధంగా నోటీసులనుజారీ చేయాలన్నారు. నగర, పట్టణ కేంద్రాలలో ప్రజలకు నివాస యోగ్యమైన ప్రాంతాలకు దగ్గరగా భూములను ఎంపిక చేయాలన్నారు. అహుడా భూ సేకరణ లో పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆయా లేఔట్స్ లలో డ్రైనేజీ, రోడ్లు, వాటర్ ట్యాంకు తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అహుడా, రెవెన్యూ శాఖ సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని ఇన్చార్జి కలెక్టర్ శివన్నారాయణ శర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో అహుడా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్,ఈ ఈ దుష్యంత్, జెపిఓ హరీష్, సర్వేయర్ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కారుణ్య నియామకాలు-నియామక ఉత్తర్వులు అందజేసిన చైర్మన్, కమిషనర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల కారుణ్య నియామకాలు పారదర్శకంగా నిర్వహించి నియామక ఉత్తర్వులను అందజేసినట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున తెలిపారు. హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మునిసిపల్ కార్యాలయంలో ఒప్పంద కార్మికులుగా పనిచేస్తూ మరణించిన, పదవీ విరమణ పొందినవారి స్థానంలో విధులు నిర్వహించడానికి వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించే విషయంలో పారదర్శకంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి 17 మందికి నియామక ఉత్తర్వులు అందించేందుకు అనుమతులు రాగా ఈ మేరకు ఆయా అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను అందజేశామన్నారు. గత మూడు సంవత్సరాలుగా వీరి ఉద్యోగ నియామకాలు జరగలేదని, గత ప్రభుత్వం వీరిని పట్టించుకోలేదన్నారు. ఉన్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి మిగతా వారికి కూడా ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. ఎక్కడా ఎవరికి డబ్బులు లేకుండా అవినీతి లేకుండా పారదర్శకంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. నియామక ఉత్తర్వులు అందజేయడం పట్ల ఉద్యోగాలు పొందిన ఆయా అభ్యర్థులు ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, సుమో సీనా, హరీష్ కుమార్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, హెల్త్ అసిస్టెంట్ కేశవ పాల్గొన్నారు.

## బిసల మానేపల్లి లో అంగరంగ వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట. గ్రామంలో కలశాల ఊరేగింపు.

### ఆలయంలో రామ తారక హెూమాలు

ప్రజా భూమి, లేపాక్షి





మండల పరిధిలోని బిసల మానేపల్లి లో సీతా,రామ, లక్ష్మణ,ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట భక్తజన సందోహం మధ్యన అంగరంగ వైభవంగా గురువారం జరిగింది. ఆగమీకులు సునీల్ శర్మ, వెంకట రామ శాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులు వేదోక్తంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట గావించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటలకు విగ్రహాలకు ప్రాణప్రతిష్ట గావించి విగ్రహ ప్రతిష్ట చేశారు. అనంతరం కలశ స్థాపన కార్యక్రమం జరిగింది. రామ తారక హెూమములు, దేవతామూర్తుల మూల మంత్ర హెూమం, ప్రతిష్టాపన హెూమం, కళా హెూమం, మూర్తి హెూమం, స్పర్శ మహాబలి అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. అనంతరం మహిళలు ఉపవాస దీక్షతో నూట ఒక్క మంది కళాశాలను గ్రామంలో ఊరేగించారు. రామాలయం నుండి మల్లేశ్వర ఆలయానికి వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ప్రధాన రహదారి గుండా గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి విమాన గోపుర, స్వామివార్ల మహాకుంభాభిషేకం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎంపీడీవో నరసింహామూర్తి, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, జయ ప్రకాష్, వెంకటాచారి, అశ్వర్థ నారాయణ, ప్రభాకర్, నారాయణస్వామి, చిన్నాది మూర్తి, సుబ్బరాయప్ప, రంగప్ప, మల్లికార్జున, శివశంకర్ లతోపాటు బిసల మానేపల్లి గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగిన ఈ పూజా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజులపాటు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.

## కోట మండలంలో వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల ఏర్పాటు

ప్రజాభూమి, కామవరపుకోట



వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, చింతలపూడి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు సూచనల మేరకు కామవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు రాయంకుల సత్య నారాయణ అధ్యక్షతన కామవరపుకోట కోట గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడానికి పరిశీలకులను నియమించినట్లు చెప్పారు .ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కీసరి సరితా భాస్కర్ రెడ్డి ని కళ్లచెరువు మరియు కె ఎస్ రామవరం గ్రామ పంచాయతీలకు పరిశీలకులుగా నియమించారు.ఏలూరు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ అవధాని రామకృష్ణ ని ఈస్ట్ ఎడవల్లి గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగింది.ఏలూరు జిల్లా అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు సాయిల స్వాతి ని పోలసిగూడెం గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగింది. కామవరపుకోట మండలం వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి వెంకట నాగ సరస్వతి ని 93-రామన్నపాలెం గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగింది కామవరపుకోట మండలం వైస్ ఎంపీపీ కనికళ్ళ రత్న కుమారి ని వీరిశెట్టిగూడెం గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగిందిరావికంపాడు ఎంపీటీసీ కనుమూరి అంజిరెడ్డి ని గుంటుపల్లి గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగింది.కామవరపుకోట ఎంపీటీసీ-1 బొల్లు సత్య నారాయణ ని ఉప్పలపాడు గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగింది8కామవరపుకోట ఎంపీటీసీ -3 మేడంకి పద్మాదేవి ని తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగిందివీరిశెట్టిగూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు ని తడికలపూడి మరియు సాగిపాడు గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగిందికామవరపుకోట మాజీ సొసైటీ అధ్యక్షులు సాయిన కనకరాజు ని అంకాలంపాడు గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగిందికామవరపుకోట సీనియర్ నాయకులు కనమతరెడ్డి ప్రసాద్ రెడ్డి ని కామవరపుకోట గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగింది కామవరపుకోట సీనియర్ నాయకులు నల్లూరి ప్రభాకర్ ని రావికంపాడు గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగింది కామవరపుకోట వార్డ్ మెంబెర్ గంట భాస్కర్ రావు ని ఆడమిల్లి గ్రామ పంచాయతీ పరిశీలకునిగా నియమించడం జరిగిందిపరిశీలకులుగా ఎంపికయైన వారు ఆయా గ్రామల్లో గ్రామ కమిటీలు గ్రామ కమిటీల ఎంపికతో పాటు గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలను సమన్వయం చేయాల్సి ఉంటుందని తెలిపారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి కమిటీలు ముందుంటాయని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ చెప్పారు.

## పురం' రైల్వే స్టేషన్ ను మోడల్ స్టేషన్ గా తీర్చిదిద్దుతాం

### -రైల్వే జనరల్ మేనేజర్ ముకుల్ శరన్ మాథూర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్





హిందూపురం రైల్వే స్టేషన్ అమృత్ పథకం కింద ఎంపిక కావడం జరిగిందని, ఆ నిధులతో రైల్వే స్టేషన్ ను మోడల్ స్టేషన్ గా తీర్చి దిద్దుతామని రైల్వే జనరల్ మేనేజర్ ముకుల్ శరన్ మాథూర్ పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం బెంగళూరు డిఆర్ఎం అష్ తోష్ కుమార్ సింగ్ తో కలిసి పరిశీలించారు. స్టేషన్ లో జరుగుతున్న పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అదేవిధంగా స్థానిక రైల్వే శాఖ అధికారులతో స్టేషన్ లో ప్రయాణికులకు ఉండాల్సిన మౌలిక వసతులపై ఆరా తీశారు. అనంతరం ఆర్ ఎం ఎస్ కార్యాలయం, ప్రయాణికుల వెయిటింగ్ హాల్, పాత గూడ్స్ రోడ్డు ఇతర విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, హిందూపురం రైల్వే స్టేషన్ అమృత్ పథకం కింద ఎంపిక కావడం జరిగిందని, సుమారు రూ.15 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. దీనికి సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు వివరించారు. సంవత్సరం లోపు ఈ పనులను పూర్తి చేసి స్టేషన్ ను అత్యంత సుందరంగా తీర్చి దిద్దడంతో పాటు ప్రయాణికులకు అవసరమైన లిఫ్ట్, ర్యాంప్, ఎక్స్ లేటర్ ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. వీటిని ఎక్కడ ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది అన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలన చేశామన్నారు. ఇదే సందర్భంగా పలువురు విలేకరులు యశ్వంతపూర్ లో ఆగాల్సిన సింధనూరు ఎక్స్ ప్రెస్ రైలు యశ్వంతపూర్ లో ప్లాట్ ఫామ్ లేకపోవడంతో హిందూపురంలో నిలుపుతున్నారని, దీనిని అనంతపురం వరకు పొడిగిస్తే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని, దీంతో పాటు పుట్టపర్తి ప్యాసింజర్ రైలును అనంతపురం వరకు పొడిగించి ధర్మవరం ప్యాసింజర్ రైలును రద్దు చేశారని, రద్దు చేసిన ధర్మవరం ప్యాసింజర్ రైలు పుట్టపర్తి వరకు కొనసాగిస్తే ప్రయాణికులకు సౌకర్యకరంగా ఉంటుందని జిఎం దృష్టికి తీసుకెళ్లారు. అనంతపురం ప్యాసింజర్ రైలులో ప్రయాణికులకు అవసరమైన మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై జనరల్ మేనేజర్ స్పందిస్తూ పరిశీలన చేసి రద్దు చేసిన రైళ్లను కొనసాగించే విధంగా చూస్తామన్నారు. మరో సంవత్సరంలో హిందూపురం రైల్వే స్టేషన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఇదే సందర్భంగా రైల్వే యూనియన్ నాయకులు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిని అందించారు. ఈయన వెంట సీనియర్ డిసిఎం నివేదిత, ఏడిఆర్ ఎం పరీక్షిత్ మోహన్, సీనియర్ డిఈ ఎన్.రాజీవ్ శర్మ, సీనియర్ డిఓఎం ప్రియా, సీనియర్ డి ఈఈ తోపాటు ఇతర అధికారులు స్థానిక రైల్వే శాఖ అధికారులు సోమప్ప, కిరణ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ని కలిసిన జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య



ప్రజాభూమి పోరుమామిళ్ల :
నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ మరియు జనసేన పార్టీ క్రమశిక్షణ కమిటీ వేముల పాటి అజయ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన పోరుమామిళ్ళ జనసేన నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య.బద్వేలు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మరియు నియోజకవర్గ సమస్యలు గురించి చర్చించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ బద్వేలు నియోజకవర్గంలో పర్యటన వుంటుంది. అని తెలియజేశారు.

## నోటు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ:




ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల మండలంలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్. ప్రసాద్ రెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి స్థానిక పోరుమామిళ్లలోని ఓ.ఎల్.ఎఫ్. జూనియర్ కళాశాలలో చదువుతున్న బాలికలు 150 మందికి ఉచితంగా బ్యాగులు, 450 నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ సిస్టర్. డెలిసి మరియు అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు-అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపం లో కొలువై ఉన్న మొట్టమొదటి షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రావణమాసం గురువారాన్ని పురస్క రించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయా స్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతన మైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొద ట కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకము తో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోం దని తెలియజేశారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు డ్రోన్స్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి

### మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి



ప్రజాభూమి, పులివెందుల
రైతులు ప్రతి ఒక్కరు డ్రోన్ సౌకర్యాలను సద్విని యోగం చేసుకోవాలని టిడిపి మాజీ పట్టణ అధ్య క్షుడు మద్దూరు వెంకటరామి రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ముద్దనూరు రోడ్డు వైయస్సార్ సర్కిల్ సమీపంలో నూతనం గా ఏర్పాటుచేసిన శ్రీరామ్ కిసాన్ డ్రోన్స్ ను ప్రారం భోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన డ్రోన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ కిసాన్ డ్రోన్స్ యజమాని మనోహర్ రైతుల కోసం క్రిమిసం హారక మందులు పిచికారి చేసే డ్రోన్స్, ఎరువులను చల్లే డ్రోన్స్ ను అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ డ్రోన్స్ వలన చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. డ్రోన్స్ తో మందులు పిచికారి చేస్తే క్రిమిసంహారక మందులు ఆదా అవుతాయన్నారు. వర్షాలు పడినప్పుడు మందులు పిచికారి చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని డ్రోన్స్ రావడంతో ఇప్పుడు చాలా సులభతరమైందన్నారు. వరి పంట, శనగ పంట, వేరుశనగ పంటకు ఎరువులు చల్లేందుకు పులివెందులకు డ్రోన్లు అందుబాటులోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ డ్రోన్ ను ఉపయోగించితే ఖర్చు తగ్గిపోవ డంతో పాటు, డబ్బులు ఆదా అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబిడ్డ హరి,పఠాన్, రాఘవేం ద్ర, భాష, రైతులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జడ్పిటిసి - స్వతంత్ర అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ మధు స్వామి నామినేషన్



ప్రజాభూమి ఒంటిమిట్ట:
కడప జిల్లా: స్థానిక పాలనలో విలక్షణ అభిప్రాయాలతో ప్రజాసేవలో పాలుపంచుకోవాలనే సంకల్పంతో సీనియర్ జర్నలిస్ట్, మండల పురోహితులుగా పేరుగాంచిన మధు స్వామి ఒంటిమిట్ట జడ్పిటిసి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయన తన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా మధు స్వామికి సంఘీభావంగా పలువురు బలపరచగా, ముఖ్యంగా స్థానికంగా మద్దతుదారులుగా ఉన్న గజ్జల శ్రీనివాసులు ఆయన నామినేషన్‌ను బలపరిచారు. మండలంలో ప్రజల సమస్యలు, ప్రాథమిక అవసరాలపై ఆయనకు ఉన్న అవగాహన, అనుభవం ఈ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.స్వతంత్రంగా బరిలో దిగిన మధు స్వామి ప్రజా సమస్యలపై గట్టిగా మాట్లాడగల సామర్థ్యంతో, పార్టీ గట్టి రాజకీయం కాకుండా ప్రజల ఆకాంక్షలకు దూరంగా ఉన్న పరిపాలనకు ప్రత్యామ్నాయంగా తానే నిలవాలన్న సంకల్పంతో ముందుకు వస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో జర్నలిజం వేదికగా ప్రభుత్వ విధానాలపై స్పష్టమైన విమర్శలు, ప్రజా గొంతుకగా వ్యవహరించిన ఆయన, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న విధానం ఆసక్తికరంగా మారింది.ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట నియోజకవర్గంలో ఎన్నికల హాట్ టాపిక్‌గా మధు స్వామి అభ్యర్థిత్వం మారుతుందని, రాజకీయ వాతావరణాన్ని మార్చే అవకాశముందని పలువురు విశ్లేషిస్తున్నారు.

## ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు గడువు పెంపు

### యాత్రికులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోండి రాష్ట్రహజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా



ప్రజాభూమి, పులివెందుల
ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అయిన విలేకరులతో మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లాల నుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇక హజ్ యాత్రకు వెళ్లాలనుకునేవారు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. విజయ వాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్‌కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందజేస్తుందని తెలియ చేశారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.

## జగనన్న పర్యటనలకు వస్తున్న జన సునామీని చూసి కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

### సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
జగనన్న పర్యటనలకు వస్తున్న జన సునామీని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపడుతుందని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫల మైందని, ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యమని ఎంపీఅవినాష్ రెడ్డి అన్నారు. గురువా రం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు, మహిళలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చ డంలో విఫలమైందన్నారు. మహిళలు ఉచిత బస్సు కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 14 నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.అంతకుముందుగా పులివెం దుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు.

## పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం :గెలిచేందుకు ఎంత రిస్కు అయినా తీసుకుంటాం

### పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
జిల్లా పార్టీ నేతలు అంతా ఉమ్మడిగా నిర్ణయం తీసుకున్నాం అని జిల్లా మంత్రి సవితమ్మ, కడప జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపోటీ చేసేం దుకు సిద్ధంగా తెలుగుదేశం పార్టీ ఉంది అన్నారు. ఈ సందర్భంగా గురువారం టిడిపి కార్యాలయంలో బీటెక్ రవి విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఆదే శాలమేరకు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆదేశిస్తే నా సతీమణి లతారెడ్డి, లేదా మా తమ్ముడు మారెడ్డి జయభరత్ రెడ్డి నిలబడేందుకు మా కుటుంబ సభ్యులు సిద్ధంగా ఉన్నామన్నారు.ఇక్కడ స్థానిక ప్రజలు కూడా టిడిపి పార్టీ అభ్యర్థు లపై ఆసక్తి చూపుతున్నారు అన్నారు. గతంలో కూడా కసునూరు గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్పంచ్ గా గెలవడం జరిగిందన్నారు. జడ్పిటిసి ఎన్నికల్లో గెలిచేందుకు ఎంత రిస్కైనా తీసుకుంటామన్నారు. గెలుపే ధ్యేయంగా పోరాడుతామన్నారు. పోరాడుతామన్నారు.

## జామురాత్రి ట్రైలర్ విడుదల చేసిన ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోని రంగనాథ స్వామి గుడి సమీపంలో ఉన్న కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న మై రాస్ కిచెన్ రెస్టారెంట్లో జామురాత్రి ఇండిపెండెంట్ ఫిల్మ్ ట్రైలర్ ను మా ఊరి సినిమా, రిచ్ కిడ్ సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి ట్రైలర్ ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జామురాత్రి ఇండిపెండెంట్ ఫిలిం ప్రొడ్యూసర్ అర్వ నాయుడు,నంద వర్ధన్ నాయు డు, డైరెక్టర్ దాసరి అవినాష్ తీసిన ఇండిపెండెంట్ ఫిలిం ఎంతో బాగుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ జామురాత్రి ఇండిపెండెంట్ ఫిలిం ను డైరెక్టర్స్ కట్ యూట్యూబ్ ఛానల్ లో చూసి సబ్స్క్రైబ్ చేసుకొని వారిని ఆదరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దాసరి అవినాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఇండిపెండెంట్ ఫిలిం చూసి లైక్ చేసి, ఆదరించాలన్నారు. పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ రైతుబిడ్డ హరి మాట్లాడుతూ ఈ ఇండిపెండెంట్ లఘు చిత్రాన్ని తీసేందుకు అవినాష్ అన్న టీం ఎంతో కష్టపడ్డారు అన్నారు. ప్రతి ఒక్కరు వారిని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెమెరామెన్, తౌషిప్ కె డి అసోసియేట్ డైరెక్టర్ మణిదీప్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రామ్ నర్రవుల, లైన్ ప్రొడ్యూసర్ పట్నం శివ, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాఘవేం ద్ర రెడ్డి, పఠాన్, మురళి, భాష, తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ ప్రారంభించిన వైయస్ మధు



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు నరసారెడ్డి, పెట్రోల్ బంక్ సమీపాన వసుంధర ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ గురువారం తొండూరుమండల వైకాపా ఇంచార్జి వైయస్ మదన్ మోహన్ రెడ్డి, (మధు) మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి లు ఎగ్జిబిషన్ ను రిబ్బన్ కట్ చేసిప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎగ్జిబిషన్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు.సరసమైన ధరలకే ఎగ్జిబిషన్ను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవే క్షణలో ఉంచుకోవాల న్నారు.అంతకు ముందుగా ఎగ్జిబిషన్ యజమాని వారిని బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారిని దుశ్శా లువాలతో, పూలహారాలతో సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫీజ్ ,మాజీ చైర్మన్ రసూల్, జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, వైసిపి పట్టణ మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్ కౌన్సిలర్లు పురుషోత్తం ఖాదర్ కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి ఎగ్జిబిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలో నైతికత సేవా భావం అవసరం :అసిస్టెంట్ కమాండర్ రాజశేఖర్ ఐపిఎస్




ప్రజాభూమి ఒంటిమిట్ట:
సిద్ధవటం మండలం భాకరాపేట సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 11వ పటాలము లో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయలలిత కుమారి మరియు సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయులు సుబ్బరాయుడు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన సభను నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ హెచ్.ఎం.సమీర్ బాష అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి 11వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ గౌరవనీయులు శ్రీ రాజశేఖర్ ఐ.పి.ఎస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి ఉపాధ్యాయుడు జీవితాంతం విద్యార్థుల మనసులో నిలిచిపోతాడు. విద్యా వ్యవస్థలో నైతికత సేవాభావం అవసరమైందని ఆయన అన్నారు జయలలిత కుమారి మేడం మరియు సుబ్బరాయుడు తమ జీవితాన్ని విద్యార్థుల అభ్యున్నతికి అంకితం చేశారని ఇటువంటి ఆదర్శ ఉపాధ్యాయుల నుంచి మనము స్ఫూర్తి పొందాలి అన్నారు ఆయన మాటలు అందరికీ ప్రేరణగా నిలిచాయి .
ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున పూలదండ, శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు సమీర్ బాష రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల బయోగ్రఫీని చదివి అందరికీ వినిపించారు. చివరగా సన్మాన గ్రహీతలు తమ జీవితానుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు, బెటాలియన్ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తొలి అడుగులో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధాకర్ ఇంటింటి ప్రచారం



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టి ఇన్చార్జి రితిష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంవత్సరములో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గురువారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ప్రతి ఇంటికి తిరిగి టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ అమ్మ ఒడి ప్రజల్లో సూపర్ సక్సెస్ అయిందని అన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తామన్నారు. మొదటి సంవత్సరం లోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల గుంతలు పడిన రోడ్ల ను అన్నిటిని కూటమి ప్రభుత్వం వస్తానే వాటిని ప్యాచ్ వర్క్ లేసి బాగు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ ఎంపిటిసి శెట్టెం ప్రతాప్, టిడిపి నాయకులు చెన్ను రమణ, పిండం ప్రసాద్, ధర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో బీసీ జనార్దన్ రెడ్డి కి ఘన స్వాగతం



ప్రజా భూమి ఒంటిమిట్ట:
ఒంటిమిట్ట: రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ బీసీ జనార్దన్ రెడ్డి గారిని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో స్థానిక హరిత హోటల్ లో గురువారం నాడు టీడీపీ కార్యకర్తలు ఘనంగా స్వాగతించారు. ప్రత్యేకంగా గజమాలతో ఆత్మీయంగా సత్కరించారు.జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఒంటిమిట్ట మండల కేంద్రంలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి ని కార్యకర్తలు ఉత్సాహభరితంగా స్వాగతించగా, నాయకత్వం చేస్తున్న చమర్తి జగన్మోహన్ రాజు గారు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా, టీడీపీ మండలాధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డిని జడ్పీటీసీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయించాలని నాయకత్వం తుది నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళా శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జగన్మోహన్ రాజు సభలో పార్టీ గెలుపు కోసం ఐక్యతగా పనిచేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# డివిజన్ స్థాయి సైన్స్ టీచర్స్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం స్థానిక జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిందివిజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు మక్కువ పెంచే విధంగా సృజనాత్మకమైన. పర్యావరణ హితమైన..నిత్య నూతనత్వంతో కూడిన. సామాజిక సమస్యలకు చక్కటి పరిష్కారం సూచించే విధంగా నూతన ఆవిష్కరణలను ప్రోత్సాహించి విద్యార్థుల ప్రాజెక్టులు రూపకల్పనలో మార్గదర్శనం చేయాలి అని ఈ దిశగా ప్రోత్సహిస్తూ ఇన్స్పైర్ మనక్ నామినేషన్లుప్రతిపాఠశాలప్రభుత్వ.ప్రైవేటు యాజమాన్యాలలో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా సైన్స్ అధికారి టి.రమేష్ కోరారు.మరో ముఖ్య అతిథి జాతీయ స్థాయి సైన్స్ అవార్డు గ్రహీత జాతీయ ఎన్విరాన్మెం టల్ కో ఆర్డినేటర్ తంగిరాల నాగ జగన్నాథ్ మాట్లాడుతూతనకు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది.. సైన్స్ పట్ల ఉన్న మక్కువ.. చిన్న చిన్న ఆలోచనలు.. నూతన ఆవిష్కరణలకు తద్వారా ఆ ప్రాజెక్టులు అనేక అవార్డులు అందుకోవడానికి కారణం అని. ప్రతి సైన్స్ ఉపాధ్యాయులు ఇలాగే గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపు ఇచ్చారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖాధి కారిణి కె.శర్వాణి..రిసోర్స్పుర్సన్స్ వికాంత్రాముడివిజన్ పరిధిలోని ఉన్నతపాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అన్నా రాంబాబు పుట్టిన రోజు ముందస్తు వేడుక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా రాంబాబు పుట్టినరోజు వేడుకను ముందస్తుగా నిర్వహించిన ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్.పోలీపల్లి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అన్నా రాంబాబు ప్రజల మనిషిని ఆయన నిండునూరేళ్లుఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో తెల్ల శంకర్ మరి కొంతమంది అభిమానులు పాల్గొన్నారు

# మాజి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



తాడేపల్లిలోని వైసీపీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసినట్లు వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, గిడ్డంగివారిపల్లె వైసీపీ నాయకులు మాచిరెడ్డి దయానందరెడ్డి, తాటిమాకులపల్లె వైసీపీ నాయకులు ఆర్ఎల్ వి ప్రసాద్ రెడ్డి లు తెలిపారు. అనంతరం శాలువ కప్పి సత్కరించినట్లు వారు తెలిపారు. అనంతరం వేంపల్లి పట్టణంలోని అభివృద్ధి పైన, సమస్యల పైన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి వివరించినట్లు జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు.

# ఎస్సీ బాలుర హాస్టల్ ను పరిశీలించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ప్రజా భూమి ,రామచంద్రపురం



రామచంద్రపురం మండలంలో సొరకాయల పాలెం లో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ ను గురువారం ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థుల మౌలిక వసతుల సౌకర్యాలను పర్యవేక్షించారు. విద్యార్థులకు అందవలసిన విద్యాసామాగ్రి, అక్కడి సౌకర్యాలు, ఆహార పదార్థాల నాణ్యత, గదుల శుభ్రత, స్థానపు గదుల శుభ్రత విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి అవసరాలు , సమస్యలున్న ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైకప్ప నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళలు రుతుచక్ర పరిశుభ్రత మీద అవగాహన కలిగి ఉండాలి- సి హెచ్ ఓ. దేవి

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు అవసరమైన ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత మీద అవగాహన సదస్సు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనదని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ నాగేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిహెచ్ఓ దేవి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారము గర్భిణీ స్త్రీలు 40 శాతం మంది రక్తహీనతతో బాధపడుతూ, గర్భాశయ క్యాన్సర్ నకు లోనవుతున్నట్లు తెలియజేశారు. ఈ క్రమంలో బాలికలందరూ రుతుక్రమము జరిగినప్పుడు పరిశుభ్రత విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఉద్భోదించారు. రక్తస్రావం అధికమైనప్పుడు రెండు ప్యాడ్లు ఒకేసారి వాడే బదులు ఒక్కొక్కటి వాడుట వలన ఇన్ఫెక్షన్లు తగ్గుతాయనీ తెలియజేశారు. అనంతరం కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి, డాక్టర్ సి.మల్లేశ్వరమ్మ, అధ్యాపకురాలు కిరణ్మయి, డాక్టర్ ఎల్. నాగలక్ష్మి దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆంక్షలు లేకుండా అన్నదాత సుఖీభవ పథకం రైతులకు అమలు చేయాలి

**- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి**

ప్రజాభూమి ,వేముల



చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2 నుంచి అమలు చేయాలని నిర్ణయించడం హర్షణీయమని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అదే సమయంలో ఈ పథకం అమలు పై ఆంక్షలు పెట్టవద్దని ప్రభుత్వానికి తులసి రెడ్డి సూచించారు. ప్రతి రైతుకు ఏటా రూ 20 వేలు ఆర్థిక సాయం చేస్తామని కూటమి పార్టీలు తమ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నాయని, ఆ ప్రకారమే అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరం లో ఈ పథకం కింద ప్రభుత్వం ఆర్థిక సాయం చేయలేదు. ఆ మొత్తాన్ని కూడా రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే రూ 20 వేల ఆర్థిక సాయం చేయాలి. కౌలు రైతులకు కూడా ఈ పథకాన్ని అమలుచేయాలి. డీ కె టి భూముల రైతులకు వర్తింప చేయాలి. చుక్కల భూముల రైతులకు వర్తింప చేయాలి. 2024 జనవరిలో రైతు భరోసా కింద 53.58 లక్షల మంది రైతుల ఖాతాలో జమ అయింది. ప్రస్తుతం 46.50 లక్షల మంది రైతుల ఖాతాల లో మాత్రమే నగదు జమ చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అనగా 7.08 లక్షల మంది రైతుల సంఖ్య తగ్గుతుంది. ఇది సమంజసం కాదు. లబ్ధి దారుల సంఖ్య తగ్గకూడదని తులసి రెడ్డి అన్నారు.

# అన్నా క్యాంటీన్లలో పారిశుద్ధ్యం లోపిస్తే కఠినచర్యలు తప్పవు: కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజా భూమి ,తిరుపతి



అన్నా క్యాంటీన్లలో పారిశుద్ధ్యం లోపిస్తే నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. గురువారం ఉదయం నగరంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లను, ఎమ్మార్ పల్లి లోని యాచకుల సహాయక కేంద్రాన్ని అధికారులతో కలసి పరిశీలించారు. అన్నా క్యాంటీన్లు పరిశుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్నా క్యాంటీన్ల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించక పోతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్యాంటీన్లోనికి ఆహార పదార్థాలు తీసుకురాక ముందే పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. టోకెన్లు ఆన్లైన్ ద్వారానే పంపిణీ చేయాలని, నిర్ణీత సమయంలో ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలని అన్నారు. ఆహార పదార్థాలు అందించే వారు ఖచ్చితంగా ధరించాలని, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని అన్నారు. ప్రతి అన్నా క్యాంటీన్ వద్ద సమయాలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. యాచకుల పునరావాస కేంద్రంలో ఉన్న వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు, అన్నా క్యాంటీన్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయాలి

ప్రజా భూమి,చంద్రగిరి



శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం మరియు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారకంగా నిర్వహించాలని రాయల్ పీపుల్స్ ఫ్రెంట్ అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రాయల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం రాయల్ కోటలో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ (ఆర్ పి ఎఫ్) నిర్వహించిన పాదయాత్రకు విశేష స్పందనతో దిగ్విజయంగా సాగింది. ఈ సందర్భంగా రాయల్ పూపుల్స్ ఫ్రంట్ సెంట్రల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాయల్ మార్చ్ ప్రారంభం మాత్రమేనని శ్రీకృష్ణదేవరాయలు జయంతిని ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించని పక్షంలో భారీ ఎత్తున ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు. రాయలసీమ నుంచే కాక విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల నుంచి కూడా పెద్దమొత్తం లో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ (ఆర్ పి ఎఫ్) సెంట్రల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, బలిజ కుల సంఘాల ప్రతినిధులు, కుల పెద్దలు హాజరై విజయవంతం చేశారు. చంద్రగిరి రాయలకోట నుండి పాదయాత్రగా వెళ్లి అలిపిరి చేరుకొని అలిపిరి పాదాల వద్ద కొబ్బరికాయలు కొట్టి తదుపరి టిటిడి పరిపాలన భవనం ఇఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్, చంద్రగిరి మునిరత్నం రాయల్, విజయవాడ పోరుమామిళ్ల ఈశ్వర్, గుంటూరు అమ్మ శ్రీనివాస్ నాయుడు, పుత్తూరు గోపి రాయల్, నగిరి బాబు, పిచ్చాటూరు త్యాగరాజు, పులివెందల అల్లం రంగనాయకులు, కడప శ్రీపతి, చక్రవర్తి, చిత్తూరు కోటేశ్వరరావు, పూతలపట్టు హేమాద్రి, పుంగనూరు రాఘవ, ఎర్రవారిపాళెం రఘు, రెడ్డప్ప, బాల పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం సీఎం మరో హామీ నెరవేరుస్తున్నారు

- ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన రాష్ట్రానికి ఎంతో మేలు చేయనుంది
- ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబే ఒక బ్రాండ్ అన్న దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మరో కీలకమైన హామీని నెరవేర్చబోతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2వ తేదీ నుంచి అమలు చేస్తుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలు ఏంటో తెలుసన్నారు. ఇప్పటికే వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన వాటిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు చెల్లించారన్నారు. ఇప్పుడు ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపు 46 లక్షల మంది రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు గాను మొదటి విడతగా వారి అకౌంట్లో 7 వేల రూపాయలు నిధులు జమ చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అలాగే బ్రాండ్ ఏపీ ప్రమోషన్లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జులై 26వ తేదీన సింగపూర్కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణతో పాటు పలువురు ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనకు వెళ్లారు. సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఎమ్మెల్యే ప్రతినిధి బృందం వరుసగా సమావేశాలు నిర్వహించి ఏపీని ప్రమోట్ చేశారన్నారు. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు ఉదాహరణగా వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించారన్నారు. ఈ పర్యటన వలన ఏపీలో ఉన్న వనరుల గురించి సింగపూర్ ప్రతినిధులకు అర్థమయ్యేలా చేసిందన్నారు. కచ్చితంగా ఇక్కడ పెట్టుబడులు పెడితే ప్రభుత్వ సహకారం ఎలా ఉంటుందన్నది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారన్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీకి ఒక బ్రాండ్ అని.. మంత్రి నారా లోకేష్ కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# దేశ రాజధాని లో బాలయ్య బిజీ బిజీ

**-పార్లమెంట్ ఆవరణలో సైకిల్ పై సందడి**

**-నియోజకవర్గ అభివృద్ధిపై కేంద్ర మంత్రులకు వినతులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గురువారం దేశ రాజధాని ఢిల్లీలో బిజీబిజీగా గడిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులు కలిసి వినతి పత్రాలను అందజేశారు. పార్లమెంట్ ఆవరణలో సైకిల్ పై సందడి చేస్తూ అందరిని ఆకర్షించారు. ఇందులో భాగంగా కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, హిందూపురం, అనంతపురం ఎంపీలు బికె పార్థసారథి అంబికా లక్ష్మీనారాయణ తో పాటు టిడిపి ఎంపీలతో కలిసి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే కేంద్రమంత్రి నితిన్ గడ్కారిని కలిసి హిందూపురం కు మణిహారం లాంటి రింగ్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా మంత్రితో మాట్లాడుతూ ఇప్పటికే 716జి జాతీయ రహదారి ముద్దనూరు నుంచి పులివెందుల, కదిరి, గోరంట్ల హిందూపురం, కగ్గల్లు సమీపంలోని 554 జాతీయ రహదారికి కలపాలని కోరారు. అక్కడి నుంచి పూలకుంట, బేవెనహళ్లి, సేవా మందిరం నుండి పరిగి మండలంలో 554వ జాతీయ రహదారికి కలిపే విధంగా మరో 28 కిలోమీటర్ల మేర రోడ్డును మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా కేంద్ర కార్మిక ఉపాధి శాఖ యువజన వ్యవహారాల క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మనసుఖ్ మండవీయా ను కలిసి రాష్ట్రంలోని అతిపెద్ద పారిశ్రామిక వాడైన తూమకుంట పారిశ్రామిక వాడలో కార్మికుల సంక్షేమం కోసం, వారి ఆరోగ్యం కోసం 30 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మాణం చేసేందుకు నిధులను మంజూరు చేయాలని కోరారు. అనంతరం గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కలిశారు. హిందూపురం పట్టణ సమగ్రాభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని, దీంతోపాటు భూగర్భ మురుగు కాలువ నిర్మాణం కోసం నిధులను కేటాయించాలని కోరుతూ దీనికి సంబంధించి వినతితో పాటు డి.పి.ఆర్ సైతం అందించారు. వీరితో పాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ను కలిసి హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన నిధులతో పాటు ఆరోగ్య పరికరాలను మంజూరు చేయాలని కోరారు. పెట్రోలియం,గ్యాస్ వ్యవహారాల మంత్రి హారీదీప్ సింగ్ పూరి ను కలిసి వినతిని అందించారు. బాలకృష్ణ వెంట స్థానిక ఎంపీ తో పాటు టిడిపి ఎంపీలు ఉన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDYRNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677